



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

గురువారం | 1 మే 2025


## రూ.2.25 కోట్లతో అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన



అద్దంకి, మేజర్‌న్యూస్: అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో ప్రమాదాల నష్టాలను మరింత తగ్గించాలని రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శింగరకొండ సమీపంలో, నామ్ రహదారి ప్రక్కన 23 సెంట్ల భూమిలో రూ. 2.25 కోట్ల అంచనాతో నిర్మించనున్న అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపనలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి సి.మాధవనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2013 డిసెంబరులో అద్దంకి అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయించామన్నారు. సొంత స్థలం లేక 12 సంవత్సరాలపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్లాట్ ఫాం వద్ద శకటాన్ని ఉంచారన్నారు. రూ. లక్ష నిధులతో రేకులషెడ్ ను నిర్మించడం ద్వారా ఇంతకాలం అక్కడ నుంచి కార్యకలాపాలు కొనసాగించారన్నారు.తొమ్మిది నెలల్లోనే మొదటి అంతస్థు భవనం ఏర్పాటు కానుందని, రెండు శకటాలు, సిబ్బంది, కార్యాలయం, అతిథిగృహం తదితర సదుపాయాలు ఏర్పాటు కానున్నట్లు జిలా అగ్నిమాపక అధికారి మాధవనాయుడు వెల్లడించారు. దీంతోపాటు చీరాల అగ్నిమాపక కేంద్రానికి కూడా రూ. 2కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, ఆయా నిధులతో పాత భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక అధికారి వెంకట్రావు, తహసీల్దార్ జీ శ్రీచరణ్, తెదేపా నేతలు పాల్గొన్నారు. కాగా అగ్నిమాప కేంద్రం వెనుక గల పొలాలకు వెళ్లే రైతులకు దారి సమస్యను తెదేపా నేత కాకాని అశోక్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించాల్సిందిగా తహసీల్దార్ కు సూచించారు.

## నిరంతర వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా

### అద్దంకిలో రూ.11.23 కోట్లతో రెండు విద్యుత్తు ఉపకేంద్రాలకు భూమిపూజ

### ఒకటి సెమీ ఇండోర్, మరొకటి అవుట్ డోర్ ఉపకేంద్రాలు: మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన విద్యుత్తు సంస్కరణల్లో భాగంగా గ్రామాల్లో నిరంతరం, వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్తు అందిస్తున్నట్లు విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి ఎన్నెస్పీ కాలనీ వద్ద సెమీ ఇండోర్ అవుట్ డోర్ విద్యుత్తు ఉపకేంద్రాల భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యుత్తు ఎస్ఈ ఆంజనేయులు అధ్యక్షత వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ సెమీ ఇండోర్‌ఉపకేంద్రానికి రూ. 6.73కోట్లు, అవుట్ డోర్ ఉపకేంద్రానికి రూ. 4.50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యుత్తులో వోల్టేజి సమస్య తీరుతుందన్నారు. కొన్ని ఫీడర్లను ఈ ఉపకేంద్రాలు పంచుకోవటం ద్వారా నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరుగుతుందన్నారు. రెండు ఉపకేంద్రాలను నాలుగు నెలల కాలంలో నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నియోజకవర్గంలో 1400 విద్యుత్తు స్థంభాలను మార్చామన్నారు. రాష్ట్రంలో 70 వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చామని, మరో 40వేల కనెక్షన్లు ఇంకా ఇవ్వాల్సి ఉందన్నారు. అనర్హులు, పాలకులైనట్లయితే రాష్ట్రం సర్వనాశనం అవుతుందనేదానికి వైకాపా పాలనే నిదర్శనమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రైతుల త్యాగంతో ఏర్పాటు అవుతున్న రాజధాని ప్రాంతాలోని ఇనుము. ఇసుక కూడా తరలించుకు పోయారని, రాజధాని

మిగతా 3లో



## వైకాపాలో 'కదిరి'కి సముచిత స్థానం

### విశాఖ పార్లమెంట్ పరిశీలకుడిగా నియామకం

### హర్షం వ్యక్తం చేస్తున్న వైసీపి శ్రేణులు


కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వైకాపాలో చేరినప్పటి నుంచి క్రమశిక్షణతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటే వేదవాక్కుగా తనవంతు విధిగా పార్టీ కోసం పని చేస్తున్నారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకుడిగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును వైకాపా అధిష్టానం నియమించింది. వైకాపాలో కష్టపడి పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందనడం నేడు కదిరి బాబురావును విశాఖ పార్లమెంట్ పరిశీలకుడిగా నియమించడం ఇందుకు నిదర్శనం. ఆది నుండి కదిరి వివాదరహితుడిగా అన్ని వర్గాలకు అన్నగా పిలిచే బాబురావు ను మాజీ సీఎం జగన్ విశాఖ పార్లమెంట్ పరిశీలకునిగా ఎంపిక చేయడం పట్ల కనిగిరి నియోజకవర్గంలో హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. వైఎస్సార్‌సిపి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎన్డీఏ కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా విజయమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలియజేశారు.

## అభివృద్ధితో ఒంగోలు రూపురేఖలు మారుస్తా

### ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే జనార్ధన్

### నగరంలో రూ.6 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అభివృద్ధిలో ఒంగోలు రూపు రేఖలను మారుస్తానని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. బుధవారం ఒంగోలు నగరంలో రూ. 6 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దామచర్ల శంకుస్థాపన చేశారు. ముందుగా 9వ డివిజన్ పులి వెంకటరెడ్డి కాలనీ వద్ద నుండి రూ. 2 కోట్లతో నిర్మించనున్న సీసీ డ్రైనేజ్‌కు శంకుస్థాపనలో పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ 6వ లైనులో రూ 2.70 కోట్లతో సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజ్‌కు శంకుస్థాపనలో పాల్గొన్నారు. అక్కడ నుండి 16వ డివిజన్ బాలాజీ నగర్‌లో రూ. 46 లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ డ్రైనేజ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం




24వ డివిజన్‌లో రూ. 40 లక్షలతో ఊరచెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 35వ డివిజన్ సాయిబాబా దేవస్థానం దగ్గర రూ. 35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

మిగతా 3లో

## సమాచార పౌర సంబంధాల శాఖ ఏడిగా టి.మోహన్‌రాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా టి.మోహన్‌రాజు పదవీ బాధ్యతలు చేపట్టారు. బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా రెండేళ్లు పనిచేశారు. అనంతరం 2024 జనవరిలో జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతిపై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. నవంబర్ మాసంలో డిప్యూటేషన్‌పై జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాపట్ల జిల్లాకు ప్రభుత్వం నియమించడం జరిగింది. తిరిగి బాపట్ల జిల్లా సమాచార శాఖకు పూర్తి ఆదనపు భాధ్యతలపై అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించడం జరిగింది. జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ సహాయకులు పద్మావతి, జూనియర్ సహాయకులు రవి, సుభాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## చీరాలలో పొలిటికల్ హీట్

### వైసిపిని వీడి తెదేపాలో చేరిన మున్సిపల్ చైర్మన్

### ఇప్పటికే చైర్మన్‌పై కూటమి కౌన్సిలర్ల అవిశ్వాసం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో రాజకీయం రోజురోజుకు రసవత్తరంగా మారుతుంది. మరికొద్ది రోజుల్లో వైసీపీ చైర్మన్ శ్రీనివాసరావు పై అవిశ్వాసం నెగ్గుతుందని భావిస్తున్న తరుణంలో చైర్మన్ శ్రీనివాసరావు బుధవారం అమరావతి సచివాలయానికి చేరుకొని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాలకొండయ్య సమక్షంలో టిడిపి కండువ కప్పుకోవడం ఆసక్తికర సన్నివేశం నెలకొంది. ఇప్పటికే మెజార్టీ కౌన్సిలర్లు అందరూ చైర్మన్ శ్రీనివాసరావు తొలగింపుపై అవిశ్వాస పత్రాన్ని కూడా కలెక్టర్ వెంకటమురళికి అందజేశారు. మే 14న ప్రత్యేక సమావేశం ద్వారా ఓటింగ్ పెట్టి అవిశ్వాసం పెట్టేందుకు కౌన్సిలర్లు అందరికీ కలెక్టర్ నోటీసులు పంపారు. ఇక కౌన్సిలర్ అందరూ క్యాంప్ రాజకీయాలు చేస్తూ ఎంజాయ్ చేస్తున్న సమయంలో వైసిపి చైర్మన్ శ్రీనివాసరావు తీసుకున్న నిర్ణయంతో పొలిటికల్ హిట్ నెలకొంది. మే 14న అసలు అవిశ్వాసం తీర్మానం ఉంటుందో లేదో అని చీరాల ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, మిన్నికంటి సుధాకర్, బాల హ్యాండ్లుమ్ అధినేత బాల తదితరులు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మహాకవి శ్రీశ్రీ 115వ జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: తెలుగు సాహితీ జగతిలో ఒక కొత్త ప్రభంజనాన్ని సృష్టించిన కవి శ్రీశ్రీ అని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన శ్రీశ్రీ 115 వ జయంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షతన నిర్వహించారు. తెలుగు సినిమా సాహిత్య చరిత్రలో శ్రీశ్రీ రచించిన తెలుగు వీర లేవరా అనే పాటకు తొలిసారిగా కేంద్ర ప్రభుత్వ అవార్డు లభించిందని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ ఈ శతాబ్దం నాది అంటూ నిర్భయంగా ప్రకటించిన కవి శ్రీశ్రీ అని అన్నారు. సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు తదితరులు శ్రీశ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .

## కష్టజీవుల కవి శ్రీశ్రీ



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగు కవిత్వాన్ని కదం తొక్కించారని, అక్షరాలను అణు బాంబులు గా పేల్చారని, కష్టజీవుల కవిగా ఖ్యాతి ఎక్కిన గొప్ప కవి శ్రీశ్రీ అని తెలియజేశారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు. శ్రీశ్రీ 115వ జయంతి సందర్భంగా బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శ్రీ శ్రీ మహాప్రస్థానం పాకెట్ పుస్తకాలను విడుదల చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ వి రమణరావు, అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలాం, లావణ్య, నైమిశా, పద్మజ, సుశీలావతి, భాస్కరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం సేవలు అభినందనీయం: ఏఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ కొనియాడారు. పోలీస్ శాఖకు 34 సంవత్సరాలపాటు విశేష సేవలను అందించి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యంను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఏప్రిల్ 30 న బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీసీ హాల్ నందు అడిషనల్ ఎస్పీ సుబ్రహ్మణ్యం దంపతులకు పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 34 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఏఎస్ఐ స్థాయిలో పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ముప్పలనేనీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే





బాపట్ల, మేజర్‌న్యూస్: ముప్పలనేనిస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మను సాదరంగా ఆహ్వానించారు ముప్పలనేని శ్రీనివాసరావు లక్ష్మి దంపతులు, వారి కుమారుడు ముప్పలనేని సుమంత్ మేఘన చౌదరి దంపతులు. పట్టణంలోని సూర్యలంక రోడ్డులో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన నూతన ముప్పలనేనీస్ ఫిల్లింగ్ స్టేషన్ ( పెట్రోల్ బంక్) ను ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్, నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బీజేపి మాజీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తోట కృష్ణ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన ధరకు అపరాలు కొనుగోలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అపరాలు భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో కొనుగోలు చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి కారంకి లక్ష్మీ ప్రసన్న బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదేవిధంగా మరొక వారం రోజుల్లో తెల్లజొన్న కొనుగోలు కేంద్రం కూడా భట్టిప్రోలు పిఎసిఎస్ లో కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కావున తెల్లజొన్న పండించిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటా రూ 3,371లకు అమ్ము కోవచ్చని తెలియజేశారు.పచ్చిరొట్ట విత్తనాలు కావలసిన రైతులు తమ గ్రామ పరిధిలోని రైతుసేవాకేంద్రాలలో ముందుగా ప్రీబుకింగ్ చేసకోవాలని తెలియజేశారు.మట్టి నమూనా పరీక్షలు చేయించుకోదలచిన రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బందికి తెలియజేసి తమ పొలాల్లో భూసార పరీక్ష చేపించు కోవాలని తద్వారం పంట భూముల్లోని సూక్ష్మ పోషక లోపాలు తెలుస్తాయని ఈ భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడుకోవాలని ఏవో తెలియజేశారు.

## బిజెపి మెప్పు కోసమే పవన్ వ్యాఖ్యలు: యార్లగడ్డ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బీజేపీ పెద్దల మెప్పుకోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని పవన్ కు కాంగ్రెస్ ను విమర్శించే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి పేర్కొన్నారు. బుధవారం వేమూరులో విలేకరులతో మాట్లాడు తూ పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు,పహల్గామ్ ఉగ్రవాద దాడిని మొట్టమొదటిగా ఖండించి,కేంద్ర ప్రభుత్వం చేపట్టే ఎటువంటి చర్యలకైన తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తుచేశారు.స్వార్థ రాజకీయాల కోసం,బిజెపి మెప్పుకోసం, అధికారం కోసం ఇలాంటి పవన్ కళ్యాణ్ ఈ సంఘటనలు వాడుకోవడం దుర్మార్గం అన్నారు.ఉగ్రదాడు లను నివారిం చడంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలు పూర్తిగా విఫలమయ్యారని దానిని కప్పిపు చ్చేందుకు బీజేపీ పెద్దలు తమ మిత్ర పార్టీలతో కాంగ్రెస్ పార్టీపై ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తు న్నారని యార్లగడ్డ గోపి తెలియజే శారు.కాంగ్రెస్ పార్టీ మతపరమైన రాజకీయాలకు ఎప్పుడు దూరంగా ఉంటుందని,కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ భావజాలం కలిగిన పార్టీ అని,దానిని గుర్తించే దేశ ప్రజలు ఐదు దశాబ్దాల పాటు అధికారాన్ని కట్టబెట్టారని గోపి పేర్కొన్నారు, దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో రాజకీయాల కోసం విమర్శలు చేయటం సహేతుకం కాదని పవన్ కళ్యాణ్ ఇకనైనా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## అమరావతి మీటింగ్ విజయవంతం చేయాలి



నగరం, మేజర్‌న్యూస్: దేశ ప్రధాని నరేంద్రమోదీ మే నెల 2వ తేదీన అమరావతి పర్యటనలో పాల్గొంటున్నందున విజయ వంతం చేయాలని మం డలంలోని ఆయా శాఖల అధికా రులు, సచివాలయ, మెడికల్, పోలీసు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు, ఏరియ కోఆర్డినేటర్ రమాదేవిలు ప్రజలను సమావేశానికి తరలించేం దుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధాని మోదీ మీటింగ్‌కు హాజరయ్యేం దుకు స్థానిక మండలానికి 15 బస్సులు కేటాయించారని వీటిలో ఎస్‌హెచ్‌జి మహిళలు, ఆసక్తిగల వారు వెళ్లాల్సిందిగా వారు కోరారు. ప్రజలకు బస్సుల్లోగాని, మీటింగ్ ప్రాం గణంలోగాని ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, ఆహారం సకాలంలో అందించేం దుకు తీసికోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సభానంతరం ప్రజలను క్షేమంగా వారి వారి ఇళ్ళకు చేర్చాల్సిందిగా సంబంధిత అధికారు లకు పర్యవేక్షణ బాధ్యతను అప్పగించారు.



## క్షయ వ్యాధి నివారణ ప్రభుత్వ లక్ష్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: 2030 నాటికి నివారణ ప్రభుత్వ లక్ష్యం అని బాపట్ల జిల్లా టీకా నియంత్రణ అధికారి డాక్టర్ మనోజ్ ప్రద్యోత్ అన్నారు. పట్టణంలోని గాజులపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ నందు సై టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సమీపంలోని క్షయ వ్యాధిగ్రస్తులకు వారి కుటుంబ సభ్యులకు, అనుమానితులకు ఇతర ఆరోగ్య సేవా సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ యొక్క స్క్రీనింగ్ పరీక్షలను ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులోకి తీసుకురావడం ప్రశంసనీయమని ఆయన అన్నారు. క్షయ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ఈ స్క్రీనింగ్ పరీక్షలు దోహదపడతాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గాజులపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ జయ సింహ, టిబి సూపర్వైజర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ వెంకాయమ్మ, ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు మల్లి బోయిన గోపి తమ్ముడి వివాహ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు సుధాకర్ - నవీనలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీరాల గోవర్ధన్ రెడ్డి, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నక్కల వీర రాఘవయ్య, పరమేశ్వరావు, వందనం తదితరులు పాల్గొన్నారు.

## బండి శ్రీనివాసులకు సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నరవ గ్రామ పంచాయతీ సర్పంచ్ బండి శ్రీనివాసులు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం నరవ సచివాలయం నందు సర్పంచ్ బండి శ్రీనివాసులును జనసేన, కట్టా రమేష్ ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్ ఇంచార్జి వేశపోగు రమేష్, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి షేక్ అహమ్మద్ బాషా, గిద్దలూరు రిపోర్టర్ షేక్ మహమ్మద్ ఖాసీం మెమోంటోఅందజేసి శాలువతో సన్మానించారు.

## కిశోరి వికాసంపై అవగాహన



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలో డ్వాక్రా బజార్ నందు కిశోరి వికాసం సమ్మర్ ప్రోగ్రామం మీటింగ్ జరిగినది ఈ మీటింగ్ నందు ఎంఎస్‌కెలను ఆశా వర్కర్స్ వివోఏను ఉద్దేశించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ లింగ వివక్షత, సంపూర్ణ ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత ఋతు స్రావం పరిశుభ్రత, లైంగిక వేధింపుల గురించి వివరించారు. ఎంఎస్‌కెలు కన్వీనర్స్ అందరికి అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించారు. సిడిపిఓ బి.సుశీల దేవి మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా గురించి, ఆత్మ రక్షణ, నైపుణ్యం ఉపాది గురించి వివరించారు. ఈ కిశోరి వికాసం మే నెల రెండవ తేది నుండి జూన్ నెల పదవ తేది వరకు ప్రతి మంగళ వారం ప్రతి శుక్ర వారం కిశోరి వికాసం మీటింగ్ జరపాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నాగరాజు, ఏటీఎం పిచ్చయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణకుమారి, లలిత సలోమి, వాసవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

## డ్రగ్స్ నియంత్రణపై రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు, ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను పెద్ద ఎత్తున వివరించడమే కాకుండా జిల్లాలో పూర్తిస్థాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా స్థాయి నార్కోటిక్స్ కంట్రోల్ కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్‌ను పూర్తి స్థాయిలో నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు, ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని అందులో భాగంగా ప్రతీ విద్యాసంస్థలో అవగాహనా కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఈగిల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను వివరించారు. జిల్లాలో ఎక్కడా గంజాయి పంట సాగు జరగడం లేదని తెలిపారు. జిల్లా మీదుగా రవాణా జరుగుతోందని, దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలను తీసుకున్నామని చెప్పారు. నమోదు చేసిన కేసుల సంఖ్యే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మత్తుపదార్థాల వినియోగాన్ని మాన్పించేందుకు జిల్లాలో డీ అడిక్షన్ సెంటర్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతోనే పూర్తి స్థాయిలో డ్రగ్స్‌ను అరికట్టవచ్చునని ఎస్పి సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లనందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్స్, కాలేజ్, హాస్టల్స్, డాబాలలో ఇజనీరింగ్, మెడికల్ కాలేజ్‌లలో బోర్డులు మత్తు పదార్థాల నివారించే చర్యలపై పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణపై రూపొందించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ డిఆర్ఓ చిన ఓబులేసు ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. జమున, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఏడుకొండలు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి నూతన గ్రామ కమిటీలు కృషి చేయాలి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నూతన గ్రామ కమిటీలు గట్టి కృషి చేయాలని పలువురు టిడిపి నాయకులు కోరారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, చింతకుంట్ల, వాగు మడుగు, వద్దిమడుగు టిడిపి గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీలు అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో చినారి కట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు యాదవ్, గొట్ల గట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటమరాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన వాల్మీకి సాయి



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాల్మీకి సాయి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధికారంలో లేదని అధైర్య పడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనిని, అందరూ పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేయాలని వాల్మీకి సాయికి మాజీ సీఎం జగన్ సూచించారు.



## నిరంతర వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా

**మొదటి పేజీ తరువాయి** లేని రాష్ట్రంగా ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ మిగిలిందన్నారు. వైకాపా నిర్లక్ష్యం కారణగా పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రంవాల్ దెబ్బతిందని, ఈకారణంగా రూ. 400 కోట్లు నీళ్లపాలయ్యాయని మండి పడ్డారు. ఇపుడు డయాఫ్రంవాల్ నిర్మించాలంటే రూ. వెయ్యికోట్లు అవసరం అవుతాయన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించిన వారెవ్వరూ విధానాలు మార్చలేదన్నారు. దివంగత ఎన్టీఆర్ ఇచ్చిన కిలో రూ.2ల బియ్యం పథకం ఇంకా అమలు అవుతుందన్నారు. కానీ జగన్మోహనరెడ్డి చేసిన నష్టాలకు ప్రజలు భరించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, అద్దంకి విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు, ఏ డి ఈ దామోదర్, తహసీల్దార్ జీ శ్రీచరణ్, ఎంపీడీవో బి.సింగయ్య, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధితో ఒంగోలు రూపురేఖలు మారుస్తా

**మొదటి పేజీ తరువాయి** పెట్టినట్లు తెలియజేశారు. ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేస్తామని, మౌలిక వసతులు కల్పిస్తాన్నారు. అభివృద్ధిలో ఒంగోలు రూపు రేఖలను మారుస్తానని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు.





# ప్రజాసమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం




## సిపిఐ జిల్లాకార్యదర్శి యం.యల్.నారాయణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పోరాటం చేస్తున్నట్లు పేదప్రజలకు అండగా నిలుస్తున్నట్లు సిపిఐ జిల్లాకార్యదర్శి యం.యల్.నారాయణ అన్నారు. బుధవారం స్థానిక బెల్లంకొండ కళాశాల ఆవరణలో సిపిఐ మండల ఆరవ మహాసభ మండల సిపిఐ కార్యదర్శి యస్.కె.వై.పెదమస్తాన్ అధ్యక్షతన జరిగినది. ఈసందర్భంగా ముందుగా సీపీఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లాకార్యదర్శి యం.యల్.నారాయణ, పలువురు నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నది సిపిఐపార్టీ అని అదేవిధంగా శతసంవత్సరాలు పూర్తిచేసుకునే ఘనచరిత్ర సిపిఐకు ఉన్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను ఒంగోలులో రాష్ట్రమహాసభలు జరుగుతాయని అదేవిధంగా మేనెల 28వతేది కనిగిరి నియోజకవర్గ మహాసభ జరుగుతున్నట్లు మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యం.యల్.నారాయణ, సయ్యద్ యాసిన్, సయ్యద్ మౌలాలి, యస్.కె.వై పెదమస్తాన్, రమేష్, నరసింహులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చటం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నందు వైజా భరత్ రెడ్డి ధర్మపత్ని నిర్మల కూతురు స్నేహలత ఆర్థిక సహకారంతో బుధవారం భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి వైజా గురువారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ప్లాస్టిక్ రహిత భోజనం ఏర్పాటు చేయడం పేదల ఆకలి తీర్చడం చాలా గొప్ప విషయం అన్నారు కాశి నాయన జీవించిన కాలంలో పురాతన దేవాలయాలు అభివృద్ధి చేస్తూ అక్కడ భోజనాలు ఏర్పాటు చేసే వారన్నారు అదే పరంపరలో ప్రస్తుతం కూడా కాశినాయన ఆశ్రమం దగ్గర నిరంతరం ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ప్రతి బుధవారం భోజనానికి ఆర్థిక సాయం అందిస్తున్న దాతలకు, భోజనం ఏర్పాటు కోసం కృషి చేస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకుని, కమిటీ వారిని అభినందించారు. దాతలు అధిక సంఖ్యలో ఆర్థిక సాయం అందించి పేదల ఆకలి తీర్చటం మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు, వేమారెడ్డి తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ వైజా రమణమ్మ, జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి విశ్రాంత బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి పోలయ్య విశ్రాంత ఆర్మీ ఉద్యోగి లింగారెడ్డి నారాయణమ్మ, బిజెపి నాయకులు బాదుల్లా, నరసింహులు, దుగ్గా రాజశేఖర్ రెడ్డి హెల్త్, ఎన్‌టివి విలేకరి కాశిరెడ్డి టీ కొట్టు నారాయణమ్మ, తదితరులు శ్రీ శ్రీ భగవాన్ కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి రాకపోక ఎదురుచూస్తున్న దావగూడూరు ప్రజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావ గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయము 12 గంటలు అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి తలుపులు తీయకపోవడంతో పలు సమస్యలపై వచ్చిన ఆ గ్రామ ప్రజలు పంచాయితీ వరండాలోనే నేల మీద కూర్చునే పరిస్థితి బుధవారం చోటు చేసుకుంది. ఈ పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు వస్తుందో తెలియదు ఎప్పుడు పోతుందో తెలియదు అంటూ స్థానికులు అంటున్నారు. 12 గంటల అయినప్పటికీ కూడా పంచాయతీ తలుపులు తెరుచుకోలేని దృశ్యం ఈ విషయంపై ఎంపీడీవోను ఎంవి రమణమూర్తి వివరణ కోరగా తనకు తెలియదని సమాధానం ఇచ్చారు. పలు సమస్యలను పంచాయతీ కార్యదర్శి తెలియపరచుటకు వచ్చిన స్థానికులు నిరాశ చెందారు.

సూర్య
www.suryaa.com




## కూటమి నాయకులతో మంత్రుల సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: అమరావతి లోని రాజధాని పునః ప్రారంభ శంకుస్థాపన కార్యక్రమం కు విచ్చేస్తున్న భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. వెలగపూడిలో 2వ తారీకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలనీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంప్ కార్యాలయంలో కూటమి నాయకులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసారు. ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, బిజెపి బాపట్ల జిల్లా మాజీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ బాపట్ల పార్లమెంటరీ పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి వడ్రణం మార్కండేయులు బాబు, బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని 9వ వార్డులో పలు కుటుంబాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం పరామర్శించారు. ఘట్టమనేని కోటయ్య ఇటీవలే మరణించగా బుధవారం జరిగిన దశదిన కార్యక్రమం సందర్భంగా హాజరై కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే వార్డులో ఆర్.ఎం.పి డాక్టర్ చెన్నుపల్లి శ్రీనివాసరావు ఇటీవలే గుండె సమస్యతో మరణించగా వారి ఇంటికి వెళ్లి శ్రీనివాసరావు చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కంచర్ల వాసు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారిగా డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి గా డాక్టర్. చుక్కారత్న మన్మోహన్ విధుల లో చేరారు. గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహించి రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరె క్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి (ఇమ్మ్యునైజేషన్ అధికారి) గా డాక్టర్. చుక్కా రత్న మన్మోహన్ నియమించబడ్డారు. వారికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశాల మేరకు జిల్లా సిబ్బంది సాదర స్వాగతం పలికారు.







# ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నాటక ప్రదర్శనలు







భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో నందమూరి తారక రామారావు కళా ప్రాంగణంలో పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుచున్న పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయస్థాయి ఆహ్వానం నాటిక,నాటక పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి బుధవారం జరిగిన ప్రదర్శనలలో ప్రథమంగా యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి సౌజన్యంతో 27వ మైలురాయి నాటకం ప్రదర్శించారు.రచన పిటి మాధవ్ దర్శకత్వం ఆర్ వాసు.

### కథా సారాంశం..

నిజం గెలుస్తుందన్నది నిజమే కానీ,గెలిచేదంతా నిజం కాదు అనేది ప్రధాన అంశంగా వ్రా యబడిన నాటకం మైలురాయి. 1932 సంవత్సరంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రాయబడిన నాటకం 27 వ మైలు రాయి.న్యాయవాదులు న్యాయం కోసం అన్న సంగతి మర్చిపోయి చాలా కాలమైంది. యిప్పుడున్న వారిలో చాలా మందిక్లయింటు వాదులే. పేరుకు మాత్రమే న్యాయవాదులు. న్యాయవాదులు తమ దగ్గరకు వచ్చే అడ్డమైన కేసులు వాదించకూడదు.సమాజానికి కీడు చేసే కేసులు వాదించకుండా ఉండటమే ఉత్తమం.అనే ప్రధాన అంశంగా రాయబడ్డ నాటిక 27 వ మైలురాయి.

### నాలుగో రోజుకు చేరిన రఘుబాబు స్మారక నాటకోత్సవాలు

క్రిమినల్ లాయరు రంగనాధాన్ని ఎవరో కత్తితో గాయ పరుస్తారు.ఎవరు గాయ పరిచారో ఎందుకు గాయ పరిచారో తెలియదు. పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తుంటారు.యింతలో లాయర్ రంగనాధం కూతురు ధరణిని చెయ్యని నేరం పై ఓ మర్డర్ కేసులో పోలీసులు అరెస్ట్ చేస్తారు.దాంతో లాయర్ రంగనాధానికి మతి పోతుంది. కూతురికి బెయిల్ రప్పించటం కోసం నానా అవస్తలు పడుతుంటాడు.ఓ రోజు లాయర్ రంగనాధం ఆఫీస్ కు యిద్దరు వ్యక్తులు వస్తారు.అప్పుడు తెలుస్తుంది లాయర్ రంగనాధానికి గతంలో తను చేసిన కేసు వల్ల ఆ కుటుంబానికి నష్టం జరిగిందని,దాని వల్ల వాళ్ళు కక్షతో యిదంతా చేస్తున్నారని తెలుసుకుంటాడు.లాయరు అనేవాడు తన దగ్గరకి వచ్చే అడ్డమైన కేసులు చేయకూడదని, నిర్ణయించుకుంటాడు. సమాజానికి కీడు కలిగించే కేసులు చెయ్యనని ప్రమాణం చేస్తాడు.రెండవ ప్రదర్శనగా సిరిమువ్వ కల్చరల్ హైదరాబాదు వారి "హక్కు" నాటిక ప్రదర్శించారు.రచన ఎడారి సోమశేఖర్,దర్శకత్వం మంజునాథ.

### కథా సారాంశం..


దేశకాలమాన,సాంప్రదాయం అన్న విషయాలను పట్టించుకోకుండా, మంచి,చెడులను దూరాలోచన చేయకుండా,పటిష్టంగా న్మించని చట్టాలి వల్ల కూలిపోతున్న సమాజంలోని కుటుంబాలు,ప్రేమ,ఆదరణ కన్నా అస్థికంగా ఉండే ఆస్తుల కోసం,హక్కు కోసం కుటుంబాల మధ్య జరుగుతున్న సంఘర్షణ. ఈనాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది.మూడవ ప్రదర్శనగా అరవింద్ తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటిక ప్రదర్శించారు.మూల కథ కొత్తూరు విజయలక్ష్మి నాటకీకరణ వల్లూరి శివప్రసాద్ దర్శకత్వం గంగోత్రి సాయి నిర్వహించారు.ఈ ప్రదర్శనల లోని నటులు చేసిన హా వభావాలు,ఆంగికం ప్రేక్షకులను రంజింపజేశాయి.ప్రదర్శనలకు వ్యాఖ్యాతగా డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు వ్యవహరించారు.ప్రదర్శనలు చేసిన నటులకు పరుచూరి వెంకటేశ్వరరావు నటి పి శివ పార్వతి తదితరులు ప్రదర్శన పారుతోషికాలను అందించారు.ఈ కార్యక్రమాలను వేజెండ్ల బసవ పున్నారావు(పెద్దబ్బాయి),వేజెండ్ల సాంబశివరావు,సతీష్, రామకోటేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.

# ప్రధాని మోడీ సభ విజయవంతం చేయండి



అద్దంకి, మేజర్‌న్యూస్: మే 2 తేదీన జరగనున్న అమరావతి పునర్నిర్మాణ సమావేశానికి అద్దంకి నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలో బుధవారం జరిగిన పలు శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రధాని మోడీ సభ విజయవంతం పై అధికారులు, స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గం నుంచి 5,000 మంది సభకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. 70 బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సభకు వచ్చే ప్రజల కోసం రవాణా, భోజన ఏర్పాట్లను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. వేసవి కాలం కాబట్టి సభకు వచ్చే వారికి మంచినీరు ప్యాకెట్లను అందించడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లను కూడా అందించేలా స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి కోరారు.

# పీతల మాఫియాను అరెస్టు చేయాలి: తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా రేపల్లె మండలం లోని చోడాయపాలెం గ్రామం బాబ్బారలంక విశ్వరం యానాది కాలనీలలోని పీతల మాపియా బాధిత కుటుంబాలను పరామర్శించి మీకు అండగా ఉంటాం హామీ ఇచ్చారు టీడీపి రాష్ట్ర నాయకులు, కుదరవెల్లి వెంకటేశ్వరరావు, యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువిధుల శంకర్ ప్రసాద్, లాయర్ దోవ రమేష్ రాంజీ, యానాది సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ కొమరగిరి చెంచయ్య. ఈ సందర్భంగా తిరువీధుల శంకర ప్రసాద్ మాట్లాడుతూ యానాది కాలనీ లోని నంబూరి పద్మ, భర్త అగ్నిమచ్చ లంకాయ్య, నక్క చంద్ర కళ లను పీతల వేటకు తీషుకొని పోయి వారి కట్టు బానిషలు చేచి పీతల వేటకు పేరు తో లక్షలు సంపాదించుకొని యానాది ప్రజలకు స్టోర్ బియ్యం సరుకులు, బీడీలు, మందు కొరకు వారానికి రూ. 300/- ఇచ్చి పీతల వేట చేయగా, రోజుకు 5 కేజీల నుండి 10 కేజీల వరకు పట్టివ్వాలి. పనికి రోజువెల్లాలి. వెళ్లకపోయినా, పీతలు తగ్గినా, భార్య,భర్తలిద్దరిని కొట్టడం, తిట్టడం జరుగుతుందని. వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకపోగా వారిని వేరేవాళ్లకి అమ్మటం చేస్తున్నారని. ఈ విషయమై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతి పత్రం అందించామని, కలెక్టర్ సానుకూలంగా స్పందించి రేపల్లె డిఎస్పి కి ఆర్డిఓ కి విచారణ జరిపి కేసు నమోదు చేయమని ఆదేశాలు జారీ చేశారు. రేపల్లె డిఎస్పి, రూరల్ సిఐ స్పందించి తప్పుడు నివేదికను మార్చి యానాదులుకు పీతల మాఫియా నుండి రక్షణ కల్పించాలని కోరమని వారు కూడా సానుకూలంగా స్పందించి యానాదులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారని తెలియజేశారు.



## జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ

**– శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాల ప్రాంగణంలో రూ. 1,62,44000 కోటి అరవై రెండు లక్షల నలభై నాలుగు వేల రూపాయలతో అప్ గ్రేడ్ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి నాయకులు, అధికార యంత్రాంగం పూలమాల శాలువాలు వేసి మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలో పూజా కార్యక్రమంలో పాల్గొని టెంకాయలు కొట్టి నూతన భవన శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని, పాఠశాలల్లో మౌళిక వసతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ రంగనాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, స్థానిక నాయకులు దూదేకుల ఆదాం, ప్రేమానంద్, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించాలి

## సాగుపై రైతుల్లో అవగాహన పెంచాలి – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విస్తృత పర్యటన



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తపట్నం మండలంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కొత్తపట్నం మండలం రంగాయపాలెంలోని శ్రీ కృష్ణం వెంకటరావు డెయిరీ ఫారంను సందర్శించి, పాడి రైతులకు సబ్సిడీతో మేత విత్తనాలను, దాణా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డెయిరీ ఫారం ఏర్పాటుకు ఎంత ఖర్చయింది, డెయిరీ నిర్వహణకు నెలకు ఎంత ఖర్చవుతుంది, ఆదాయం ఎంత వస్తుంది తదితర విషయాలను జిల్లా కలెక్టర్, డెయిరీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

**వేరుశనగ పొలం సందర్శన....**

అనంతరం జిల్లా కలెక్టర్, కొత్తపట్నం డిడికాలనీలో రైతు పి. వెంకటేశ్వర్లు సంబంధించి ప్రకృతి వ్యవసాయంతో సాగు చేస్తున్న వేరుశనగ పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**వ్యవసాయ క్షేత్రం సందర్శన....**

అనంతరం జిల్లా కలెక్టర్ కొత్తపట్నం మండలం, గమళ్ళపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా పిఎండిఎస్ విధానంలో సాగు చేస్తున్న రైతు పి.వెంకటేశ్వర రెడ్డికి సంబంధించిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు పిఎండిఎస్ విధానం వలన సాయిల్ హెల్త్, క్రాప్ హెల్త్ బాగా వృద్ధి చెందుతుందని వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

**హార్టికల్చర్ క్షేత్రం సందర్శన....**

అనంతరం జిల్లా కలెక్టర్, కొత్తపట్నంలోని హార్టీకల్చర్ క్షేత్రాన్ని సందర్శించి, పలు రకాల హార్టీకల్చర్ మొక్కల పెంపకం విధానాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఎండిఎస్ కిట్‌ల తయారీ మరియు పంపిణీపై అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ తిలకించి సంబంధిత అధికారులు, రైతుల వద్ద నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, రైతులకు జీలుగా, జనుము, పిల్లిపిసర విత్తనాలను సబ్సిడీతో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, పశు సంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, వ్యవసాయ శాఖ ఇంచార్జి జెడి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, ప్రకృతి వ్యవసాయ డిపిఎం సుభాషిణి, ఎపిఎంఐపి పిడి రమణ, జిల్లా హార్టీకల్చర్ అధికారి గోపి చంద్, తహసిల్దార్ మధుసూధన రావు, ఎంపిడిఓ శ్రీకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గ్రామ కమిటీల నియామకం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బుధవారం మండలంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో మండలంలో నల్లమడుగుల గ్రామకమిటీ ఇతర కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా నల్లమడుగుల గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడుగా గుర్రం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడుగా సూరిపోగు కొండయ్య, ప్రధానకార్యదర్శిగా షేక్ ఖాజావలి, బూత్ కన్వీనరుగా గుర్రం నాగేశ్వరరావు, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా నియమించినట్లు మండల టిడిపిఅధ్యక్షుడు వెంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో తెలుగుదేశం అభివృద్ధికి కృషిచేయాలని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ విజయాలు వచ్చేలా అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు, కమిటీ ప్రతినిధులు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో బి.వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకటకొండయ్య, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: పౌర గ్రంథాలయ సంచాలకులు ఎ.కృష్ణమోహన్, డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్‌శాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న వేసవి శిక్షణ తరగతుల గురించి సూ చనలు ఇచ్చారు.వేసవిలో పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, మంచి పుస్తకాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రంథాలయంలో రాక్స్ నందు అమర్చిన పుస్తకాలు, పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు,విజ్ఞా నదాయకమైన పుస్తకాలు చదివించారు. 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించి గెలుపొందిన 13మంది విజేతలకు బహుమతులు అందజేశారు. 20 మంది విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం ఇచ్చారు. పిల్లలందరికీ స్నాక్స్ పంచిపెట్టారు.

## నాగమల్లేశ్వర్‌రెడ్డికి ఘన సత్కారం

జరుగమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కె.నాగమల్లేశ్వర్ రెడ్డి పనిచేస్తూ పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సన్మానం సభ కార్యక్రమం ఎంపీడీవో ఎంవి రమణమూర్తి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ మండలంకు నందనవనం పంచాయతీ కార్యదర్శిగా కె.నాగమల్లేశ్వర్ రెడ్డితోపాటు నేను కూడా ఈ మండలంకు ఎంపీడీవో గా రావడం జరిగిందని తనకు చేదుడు వాదోడుగా ఉంటూ పని విషయాల్లో చాకచక్యంగా పంచాయతీ విధుల్లో చేపట్టే వ్యక్తి నాగమల్లేశ్వర్ రెడ్డి అని బదిలీపై వెళ్లడం చాలా బాధాకరంగా ఉందన్నారు. పని చేసే వ్యక్తులను గుర్తించుకోవడం జరుగుతుందన్నారు. కానీ బదిలీలు అనేది సహజమన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శులు కలిసి బదిలీపై వెళ్తున్న నాగమల్లేశ్వర్ రెడ్డికి ఘనంగా శాలువాతో సత్కరించారు.



## ఏపి కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా మండవ మురళీకృష్ణ ఏకగ్రీవం

### మంగళగిరిలో కమ్మవారి సేవాసమాఖ్య సమావేశంలో పెద్దల తీర్మానం





ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగళగిరిలోని రాయల్ బ్యాంకెట్ హాలులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమ్మ పెద్దలు సమావేశము ఏర్పాటుచేసారు. ఈ సమావేశమంలో రాష్ట్ర కమ్మ సామజిక వర్గం అవసరాలు దృష్ట్యా కమ్మవారి సేవా సమాఖ్య–ఆంధ్రప్రదేశ్ 'పేరిట ఒకట్రస్టును కమ్మ వారి సేవా సమాఖ్య–ఆంధ్రప్రదేశ్' ఏర్పాటు ఏర్పాటు చేసారు. ఆ ట్రస్టుకు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావుని, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధానకార్యదర్శిగా కొత్తపల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ కోటేశ్వరరావు,కార్యదర్శిగా సూరపనేని స్వరూప రాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టును ఏర్పాటు చేసిన గూడూరు సత్యనారాయణకుకి రాష్ట్ర కమ్మ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందలపు జగదీష్, టిటిడి అక్కిన ముని కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, గుమ్మడి రామకృష్ణ గద్దె శ్రీనివాస్, దీని కామేశ్వరరావు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసమితి కార్యదర్శి ఆలా నాగేశ్వరరావు, కమ్మవారి సేవా సమితి కమ్మవారి సేవాసమితి కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నంద్యాల రోడ్డులోని చీతీరాల కళ్యాణ మండపంలో రిటైర్డ్ టీచర్ తాండవ వెంకటేశ్వర్లు కుమారుడు యోగేష్, గాయత్రీలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నరేగా వెన్స్ డే

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నందు నరేగా వెన్స్ డే మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బారాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతి పంచాయతీ నందు లేబర్ బడ్జెట్ పెంపుదలకు, యావరేజ్‌వే పెంపుదలకు తీసుకొనవలసిన చర్యల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.



# ‘2న ప్రధాని సభను విజయవంతం చేయండి’



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాజధాని నిర్మాణ పనులకు పునఃశంకుస్థాపన మహోత్సవం సందర్భంగా ఈ నెల 2వ తేదీ అమరావతిలో జరుగు భారత ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మోదీ పర్యటన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత గలదని ఆయన పేర్కొన్నారు. అమరావతిని అభివృద్ధి చేయాలన్న సంకల్పానికి ఇది నూతన శక్తిని, ప్రేరణను కలిగిస్తుందని, కావున ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని సభను విజయవంతం చేయాలని విలువనిచ్చారు. అమరావతిని వాస్తవిక రాజధానిగా తీర్చిదిద్దడంలో కేంద్రం మద్దతు చాలా కీలకమని అన్నారు. రూ.43 వేల కోట్ల నిధులతో రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో అమరావతి నగరం దేశంలోనే ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతుందని, తద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఆయన అన్నారు. బీజేపీ పార్టీ అమరావతి, ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందడుగు వేస్తుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ అలీజహీర్‌కు ఘన సన్మానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఘన విజయం సాధించి అధ్యక్షునిగా ఎన్నికైన ప్రముఖ సీనియర్ న్యాయవాది సయ్యద్ అలీ జహీర్‌ను కంభం మాజీ జడ్పీటీసీ, లయన్స్ క్లబ్ సభ్యులైన జాకీర్ హుస్సేన్, మహబూబ్ బేగ్‌లు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఆయనకు గల అపారమైన అనుభవంతో కక్షి దారులకు, బార్ అసోసియేషన్‌కు విలువైన సేవలందించి పదవికి వన్నె తేగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హరికృష్ణ, అచ్చిరెడ్డి, వెలుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైవీ సుబ్బారెడ్డికి అన్నా ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు టౌన్ వైవీ సుబ్బారెడ్డి స్వగృహం నందు రేపు జన్మదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అమరావతిలో ప్రధానమంత్రి మోడీ పర్యటనను విజయవంతం చేయాలని ఎండిఓ అద్దూరి శ్రీనివాసరావు చెప్పారు. ప్రధాని మోడీ సభకు కర్లపాలెం మండలం నుంచి జన సమీకరణ కోసం 17 బస్సులలో నాయకులు ప్రజలు తరలి వెళ్లడం జరుగుతుందని చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బస్సులలో కావాల్సిన అన్ని సౌకర్యాలు భోజనం, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ఎల్ ప్యాకెట్స్, ప్రాథమిక చికిత్స కిట్లను ఉంచడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పారు. మోదీ పర్యటన అనంతరం తిరిగి ప్రజలను సురక్షితం తీసుకువస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, ఏ పీఎం శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఏఎన్ఎం లు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పొగాకు వేలం కేంద్రం సందర్శన



మార్కాపురం, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండలం వెల్లంపల్లి గ్రామంలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి, పొగాకు ధరలపై రైతులను అడిగి తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి ,ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షుడు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజి మంత్రి ఆదిమూలపు సురేశ్, గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు, కనిగిరి నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త దద్దల నారాయణ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చీరాల పట్టణంలో భారీ చోరీ

### 117 సవర్ల బంగారంతో పాటు రూ.1.60 లక్షలు నగదు మాయం



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో భారీ చోరీ జరిగింది. పట్టణంలోని పువ్వాడవారి వీధిలో నివాసముంటున్న వ్యాపారవేత్త మువ్వల శివప్రసాద్ రావు ఇంట్లో ఏకంగా 117 సవర్ల బంగారంతో పాటు, రూ.1,60,000ల నగదును దొంగలు దోచుకెళ్లారు. ఇంటి యజమాని శివప్రసాద్ రావు తన భార్యతో కలసి ఆసుపత్రికి వెళ్లి వచ్చేసరికి ఈ ఘటన జరిగింది. తలుపులు పగలగొట్టి ఇంట్లో సామాన్లు చల్లాచదురుగా పడి ఉండడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, క్లూస్ టీంరంగంలోకి దిగి ఆధారాల కోసం జల్లెడు పడుతుంది. అయితే ఘటన జరిగిన ప్రదేశంలో కారంపొడి చల్లి ఉండటాన్ని గమనించిన పోలీసులు దొంగలు ప్లానింగ్ ప్రకారం చేశారని భావిస్తున్నారు. చుట్టుపక్కల సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తును పోలీసులు మరింత వేగవంతం చేశారు. బాధితుల నుంచి నిషితంగా వివరాలు సేకరిస్తూ అనుమానితులను పోలీసులు తమదైన శైలిలో విచారిస్తున్నారు. అయితే ఎప్పుడు ప్రశాం తంగా ఉండే ప్రాంతంలో భారీ దొంగతనం జరగడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీ లకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనం తరం పంచాయతీలో మూగజీవాల కోసం నిర్మించిన నీటి తొట్లను పరిశీలించారు. ఎండ లు సమీపిస్తున్న తరుణంలో మూగజీ వాలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ నీటి తొట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధి కారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర వికాసంపై శిక్షణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సిడిపిఓ జి.దేవకృపావరం అధ్యక్షతన అంగన్వాడి టీచర్లు, ఆశ ఎంఎస్కేలు వివో లుశిక్షణ కార్యక్రమంలో క్రింది అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో మహబూబ్ బాషా మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిషోర్ బాలికలు బడి లోపల బడి బయట ఉన్నటువంటి కౌమార దశ బాలికలను గుర్తించి వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వివిధ అంశాలపై ఐసిపిఎస్ లీగల్ ఆఫీసర్ బి.రత్నప్రసాద్, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీలక్ష్మి ప్రదం, జిల్లా కోఆర్డినేటర్ ప్రసన్న వెంకటలక్ష్మి, వివిధ శాఖలతో కలిసి కౌమార బాలికల భవిష్యత్తు బలోపేతం చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేసవి సెలవుల్లో ప్రభుత్వం వారు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం జరిగించాలని ప్రభుత్వం వారు ఇచ్చిన వివిధ అంశాలలో బాలికలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో కిశోర బాలికలు, అంగన్వాడి కార్యకర్తలు, ఎమ్మెస్కేలు, ఆశా వర్కర్లు, ఆక్టివ్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలుకు బహిరంగ వేలం

కర్లపాలెం, మేజర్ న్యూస్. కర్లపాలెం మండలములోని యాజలి గ్రామ సర్వే నెం. 494/1 , 503/1 లో గల 4.03 సెంట్లు జిల్లా పరిషత్ వ్యవసాయ భూమికి సంబంధించి అప్ సెట్ ధర 1 ఏకరమునకు రూ.15500 చొప్పున రూ. 62,465/- లు కౌలుగా నిర్ణయించి బహిరంగ వేలము నిర్వహిస్తున్నర్లు ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఈనెల 3 న శనివారం సాయంత్రం 3.00 గం.లకు బహిరంగ వేలము వేయుటకు నిర్ణయించినట్లు తెలిపారు.వ్యవసాయ భూమి కౌలుకు కావలసిన వారు బహిరంగ వేలములో పాల్గొనవలసినదిగా కోరుతున్నామన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా సమీపంలో బుధవారం సాయంత్రం చందోలు ఎస్సై శివకుమార్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు ఇద్దరూ ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలి అన్నారు. అలాగే అధిక సంఖ్యలో ఆటోలో ప్రయాణికులను కూలీలను ఎక్కించుకోరాదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోల్లో ప్రజలను అధిక సంఖ్యలో ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉపాధి పనులను పిడి పరిశీలన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరులో జరుగుతున్న ఉపాధి పనులను జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలు చేస్తున్న ఫీడర్ ఛానల్ వర్క్ పనులను ఆయన పరిశీలించారు. ఫార్మా పాండు గురించి కూలీలకు అవగాహన కల్పించారు. కూలీలందరూ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. దినసరి వేతనం గురించి కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ సమయం పని చేసి రూ.300లు కూలి వచ్చినట్లుగా చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సుబ్బారావు, ఎంపీడీవో దేవసేనకుమారి, ఏపీవో మాచర్ల తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోనీ విద్యార్థి తల్లిదండ్రులకు మండల విద్యా శాఖ అధికారులు సమాచారం మేరకు ప్రైవేటు పాఠశాలలో అర్హత కలిగిన పేద విద్యార్థులకు 25శాతం ఉచితంగా సీట్లు మంజూరు చేపడతాయని మండల విద్యాశాఖ అధికారులు శామ్యూల్ జాన్, ఇందిరా ప్రసాద్ తెలియజేశారు. అర్హత కలిగిన 5 సంవత్సరాలు నిండి 1వ తరగతిలో చేరబోయే విద్యార్థులు ఆన్లైన్ నందు మే నెల రెండవ తేదీ నుండి రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. ఏమైనా వివరాలు కావాలంటే విద్యా శాఖ అధికారులు సంప్రదించాలని తెలిపారు. వెబ్సైట్ వివరాలు సిఎస్ఇ.ఎపి.జివోవి.ఇన్‌లో చూడాలన్నారు.

# నీటి పన్ను పెంపుపై దుమారం

## పెంపు కారకులు వైసీపీనే - 2022లోనే తీర్మానం

### టిడిపి కౌన్సిలర్లు ఆరోపణ

### ప్రజలపై నీటి పన్నుభారం తగ్గించాల్సిందే

### తగ్గింపునకు పాలకవర్గం నిర్ణయం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నీటి పన్నుల పెంపుపై దుమారం రేగింది. సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ జి రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. నీటి పన్నుల పెంపుకు కారకులు వైసీపీ నే అంటూ ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. కౌన్సిలర్ల వాదోపవాదములు సాగాయి. 2022 లోనే అప్పటి ప్రభుత్వ హయాంలోనే నీటి పన్నుల పెంపును కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. పెంచిన నీటి పన్నులు విషయంలో సామాన్యులు ఎలా కడతారని వారిపై భారం పడుతుందని, ప్రజలకు మేము ఏ విధంగా సమాధానం చెప్పాలంటూ ప్రతిపక్ష కౌన్సిలర్లు ధ్వజమెత్తడంతో, ప్రజలపై నీటి పన్ను తగ్గించేందుకు కౌన్సిలర్లు పట్టుబట్టడంతో, ఒకంత తగ్గిన పాలకవర్గముం నీటి పన్నుల విషయములో తగ్గింపుకు అంగీ కరించారు. చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో నీటి పన్నులను అమాంతంగా పెంచిన విషయంలో కౌన్సిల్ సభ్యులందరూ ప్రజలపై భారాన్ని తగ్గించాల్సిందేనని పట్టు పట్టడంతో తదుపరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసేందుకు అంగీకారం కుదిరింది. నీటి పన్ను 20 రూపాయల నుంచి 100 రూపాయలు పెంచగా, నేడు జరిగిన విలేకరుల సమావేశంలో 20 రూపాయల నుంచి 50 రూపాయల వరకు పెంచేందుకు పాలకవర్గం శుభవార్త తెలిపారు. వచ్చే నెలలో జరిగే కౌన్సిల్ సమావేశంలో నీటి పన్నును 50 రూపాయలకు పెంచుతూ తీర్మానం చేస్తామని తెలిపారు.

**15 అంశాలకు 10 అంశాలకు తిరస్కరణ**

చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అజెండాలో 15 అంశాలు పొందుపరచగా, వాటిలో పది అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా తిరస్కరించింది. కాంట్రాక్టర్ సక్రమంగా పనులు చేయకపోవడం వల్లే ఆయా అంశాలను తిరస్కరించడం జరిగిందని చైర్‌పర్సన్ జి.రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు,మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డిని బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు పూలమాల వేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పంచాయతీ అభివృద్ధి పనుల పురోగతిపై కమిషనర్ నారాయణరెడ్డితో చర్చించారు. నగర పంచాయతీలో ముఖ్యంగా రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజ్, పారిశుధ్యం, వీధిలైట్లుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అందుకు స్పందించిన కమిషనర్ వీలైనంత త్వరలో నగర పంచాయతీలోని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కమిషనర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో టిడిపి పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, టిడిపి నాయకులు బత్తిన ఓబయ్య, బత్తిన వెంకట్రావు, 9వ వార్డు ఇన్చార్జి వీరిశెట్టి సురేష్, మాజీ వార్డ్ సభ్యులు రోళ్ళ శ్రీను, వెలుగోడు వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు ఉన్నారు.

# మెట్టు వెంకటరెడ్డి అన్నా.. బాగున్నావా

## వైసీపీ నాయకులను ఆప్యాయంగా పలకరించిన బూచేపల్లి



పొదిలి, మేజర్‌న్యూస్: మెట్టు అన్నా బాగున్నావా అంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. బుధవారం కనిగిరిలో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలోని పొదిలి విశ్వనాధపురంలోని ఎం.వి.ఆర్ రెసిడెన్సీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మెట్టు వెంకటరెడ్డి తో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కొద్దిసేపు మాట్లాడారు. బూచేపల్లి ని కలిసిన వారిలో కొనకొనమిట్ల మండల జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మంగాపురం సర్పంచ్ భేతా ప్రకాష్ రెడ్డి, గొట్లగట్టు వైస్ ప్రెసిడెంట్ గాడి కోనేటి రెడ్డి, వద్దిమడుగు ఎంపీటీసీ చక్కెర వెలుగొండయ్య, సిద్ధవరం ఉపసర్పంచ్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# భైరవకోన వేలంపాట ఆదాయం రూ.41,17,000లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం వేలంపాటల ద్వారా ఆదాయం 41,17,000 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి తెలిపారు.భైరవకోనలో 01-06-2025 నుండి 31-05-2026 వరకు అనగా సంవత్సరంపాటు వాహనపార్కింగ్ ఇతర వస్తువులకు సంభందించి బుధవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి జి.సత్యనారాయణ సమక్షంలో దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు(చైర్మన్), ఇఓ వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన పార్కింగ్ రుసుం వసూలుహక్కు 10,74,000 కొబ్బరికాయలు పూజాద్రవ్యాలు చీరెలు జాకెట్లు పూలు పండ్లు అమ్ముకునే హక్కు 14,05,000 మిఠాయిలు అమ్ముకునే హక్కు 1,25,000 ఫ్యాన్సీవస్తువులు అమ్ముకునే హక్కు 7,30,000 కూల్ డ్రింక్స్ ఐస్ క్రీమ్ అమ్ముకునేందుకు 2,01,000 ఫలాహరశాల నడుపుకునే హక్కు 1,54,000 క్యాసెట్లు సిడిలు అమ్ముకునే హక్కు 1,98,000 అమ్మవారికి సమర్పించు చీరెలు జాకెట్లు పోగుచేసుకునే హక్కు 62,000 కొబ్బరిచిప్పలు పొగుచేసుకునే హక్కు 1,68,000 మొత్తం 41,17,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు గత సంవత్సరం కంటే అధికంగా 13,25,500 రూపాయలు వచ్చినట్లు అదేవిధంగా తలనీలాలు పొగుచేసుకునే పాటను వాయిదా వేసినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ అధికారులు జి.సత్యనారాయణ, డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు (చైర్మన్) మాజీ చైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు, యం.శ్రీనివాసరాజు, మద్దులూరి వెంకటరాజు,ముప్పాళ్ల శ్రీనివాసరాజు, రుద్రరాజు రాజేంద్ర,దేవస్థానం సిబ్బంది, పలువురు స్థానికులు, పాటదారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ఉచిత అడ్మిషన్లు

టంగుటూరు, మేజర్‌న్యూస్: విద్య హక్కు చట్టం 2009 సెక్షన్ 12 ..1సి ప్రకారంగా 2025-26 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతిలో మండలంలోని 12 ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత అడ్మిషన్లు పొందవచ్చు అని టంగుటూరు మండల విద్యాధికారి తన్నీరు బాలాజీ అన్నారు. విద్యాహక్కుచట్టం 2009 ప్రకారంగా మండలంలోని ప్రైవేటు పాఠశాలల నుండి ఒకటి నుంచి మూడు కిలోమీటర్ల పరిధిలో విద్యార్థులు ఒకటవ తరగతిలో ప్రవేశాలు పొందవచ్చని ఆయన తెలిపారు. విద్యార్థులు జూన్ 2, 2019 నుంచి మే 31 , 2020 మధ్య జన్మించి ఐదు సంవత్సరాల వయస్సు నిండిన వారై ఉండాలి. అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బిసి, మైనార్టీ మరియు ఓసి అల్పాదాయ వర్గాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు. దరఖాస్తు సమర్పించడానికి తల్లిదండ్రులు ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డు, రేషన్ కార్డు ,పాస్పోర్ట్ ,డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఐడికార్డులు చూపిస్తే సరిపోతుందని తెలిపారు. దరఖాస్తు సమర్పించడానికి తేదీ 2.5.25 నుండి 15.5.2025 వరకు ఉంటుంది. విద్యార్థులు తమ ఆధార్ ద్వారా ప్రాథమిక వివరాలతో www.cse.ap.gov.in లాగిన్‌లో సచివాలయంలో గాని, ఇంటర్నెట్లో కానీ, మీ సేవలో కానీ దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా బాలాజీ తెలిపారు

# సమాచార హక్కు చట్టంతో అక్రమాలకు అడ్డుకట్ట



టంగుటూరు, మేజర్ న్యూస్: సమాచార హక్కు చట్టంతో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చునని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ చావలి సునీల్ ఆదేశాల మేరకు మండలంలోని అనంతవరం గ్రామంలో బుధవారం సమాచార హక్కు చట్టం2005పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డుతో మండలాల్లో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో సమాచార హక్కు చట్టంతో ప్రశ్నించవచ్చుని అధికారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అనంతవరం ఉపసర్పంచ్ కసుకుర్తి భాస్కరరావు, వెలగపూడి మాజీ సర్పంచ్ కె.వెంకటేశ్వర్లు, ఎంఈఓ చెంచు పున్నయ్య, ఏపీవో మాచర్ల, పంచాయతీ కార్యదర్శి మాలతి, మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్డిపాలెం అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్న భోజనం బ్రేక్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో బుధవారం మధ్యాహ్నం భోజనం బ్రేక్ పడింది వివరాల్లోకి వెళితే ఈ అంగన్వాడి కేంద్రంలో ఇద్దరు అంగన్వాడి టీచర్లు ఒక ఆయా మాత్రమే ఉండేది. అయితే ఇక్కడ ఐదుగురు పిల్లల మాత్రమే అంగన్వాడి స్కూల్‌కి వస్తూ ఉంటారు. ఇక్కడ ఆయా అన్నం వండితే పిల్లలు తినడం లేదని అంగన్వాడి కార్యకర్త ఆదిలక్ష్మి తెలిపారు. ఎందుకు ఏమిటి తెలియటం లేదు. ఏది ఏమైనప్పటికీ బుధవారం మధ్యాహ్నం భోజనం వండకపోవడంతో పిల్లలు ఆకలి తీర్చేందుకు ఇంటికి వెళ్లారు. ఈ విషయంపై సూపర్వైజర్‌ను ఎల్.విజయ వివరణ కోరగా అక్కడ పనిచేస్తున్న అంగన్వాడి ఆయా పిల్లలకు సక్రమంగా భోజనం ఉండకపోవడం, వండిన భోజనం పిల్లలు ఇష్టపడటం లేదని పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారని ఆమె తెలిపారు.

# కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఎన్జీవో నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డిని బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఏపీ ఎన్జీవో పొదిలి తాలూకా యూనిట్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కమిషనర్ నారాయణ రెడ్డికి పొదిలి తాలూకా యూనిట్ నాయకులు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి షేక్ సంధాని భాష, ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా. కె.విజయ, సంయుక్త కార్యదర్శి షేక్ యూసఫ్‌లు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప ఖజానా అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్జీవో నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఉప ఖజానా అధికారి ఎన్ వి.కృష్ణను బుధవారం స్థానిక ఉప ఖజానా కార్యాలయంలో ఏపీ ఎన్జీవో నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ఖజానా అధికారి ఎన్ వి కృష్ణకు ఏపీ ఎన్జీవో పొదిలి తాలూకా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి షేక్ సంధాని భాష, ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా, కె విజయ, సంయుక్త కార్యదర్శి షేక్ యూసఫ్‌లు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డిని బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో టిడిపి మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, వాసవి షాపింగ్ కాంప్లెక్స్ ట్రెజరర్ సోమిశెట్టి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర పంచాయతీ అభివృద్ధికి గట్టి కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరెడ్డిని కోరారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వైద్యాధికారులతో సమావేశమై జిల్లాలోని గిద్దలూరు, వై.పాలెం, కొండపి, మార్కాపురం, రిమ్స్ ఆసుపత్రుల్లో నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత మెడికల్ అధికారులతో సమీక్షించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో మాతృ మరణాలు తగ్గించడం, పుట్టిన బిడ్డలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కనిగిరి ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విధంగా నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాన్ని గిద్దలూరు, వై. పాలెం, కొండపి, మార్కాపురం, రిమ్స్ ఆసుపత్రుల్లో ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అందుకు సంబంధించిన పనులను సత్వరం పూర్తి చేసేలా చర్యలుచేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, డిసిహెచ్‌ఎస్ డా. శ్రీనివాస నాయక, ఎపిఎమ్ఎస్ఐడిసి ఈఈ శ నిర్మల్ కుమార్, కమ్యూనిటీ ఎంపవర్మెంట్ ల్యాబ్ రీసర్చ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి శ్రావ్య, గిద్దలూరు, వై.పాలెం, కొండపి, మార్కాపురం, ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఎంపి మాగుంట కుటుంబం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్‌సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గీతలతా రెడ్డిల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం తిరుమలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారితో పాటు యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, వారి సతీమణి మాగుంట చందన, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# శ్రీరామ్ హాస్పిటల్‌లో నూతన 'ఫుడ్‌కార్నర్ క్యాంటీన్'





### ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీరామ్ ఫుడ్‌కార్నర్ 'క్యాంటీన్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. హాస్పిటల్‌కు వచ్చిన పేషెంట్లకు సందర్శకులకు స్టాఫ్ సౌకర్యార్థం టిఫిన్, మీల్స్, జ్యూస్ ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఈ క్యాంటీన్ ద్వారా పోషకాహార నిపుణులు (డైటీషియన్) పర్యవేక్షణలో పేషెంట్లకు పోషక ఆహారం అందజేయబడుతుందని తెలియజేశారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గత 12 సంవత్సరాల నుండి ప్రతినెల మొదటి గురువారం పేద ప్రజలకు ఉచితంగా అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచిత ఓపి, షుగర్ థైరాయిడ్, ఈసీజీ, గర్భిణీ స్త్రీలకు అల్ట్రాసౌండ్ స్కాన్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష లాంటి వివిధ పదకొండు రకాల విలువైన పరీక్షలకు ఉచితంగా చేయబడుతున్నా యని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు అలాగే వంశీకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో మెదడు వెన్నెముక, నరముల వైద్య విభాగం నూతనంగా ప్రారంభించామని అనుభవజ్ఞులైన డాక్టర్ల ఆధ్వర్యంలో పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డాక్టర్ చాపల శాంతకుమారి, క్యాంటీన్ ప్రతినిధులు బాలకృష్ణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వపడేలా అమరావతి నిర్మాణం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: ప్రపంచ దేశాలు గర్వపడేలా ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతి కు శ్రీకారం చుట్టిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ చేతులమీదుగా జరగనున్న అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వం పరిపాలనానుమతులు మంజూరు చేసిందన్నారు. ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి రుణం మంజూరైందన్నారు. జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంకు కేఎఫ్ డబ్ల్యూ నుంచి రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూన్నట్లు పేర్కొన్నారు. ప్రజా రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు. పదేళ్ల తరవాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ పెరుగుతుందన్నారు. అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుందని, అమరావతి నగర విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు. అమరావతిని పూర్తిగా చంపేయాలనే దుష్ట ఆలోచనలతో జగన్‌రెడ్డి అండ్ కో రాజధాని రైతులను చిత్ర హింసలకు గురి చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీ రాజధాని అమరావతిని కుప్పకూల్చి, ఎక్కడి పనులు అక్కడ ఆపేశాడని పేర్కొన్నారు. వీలైతే కూల్చేశాడు. రోడ్లను తవ్వేసి వైసీపీ నేతలు, కార్యకర్తలకు దోచిపెట్టాడు. అమరావతిని శ్మశానం అనీ, ఎడారి ప్రాంతం అని, ఒక్క సామాజిక వర్గానికి చెందిన ప్రాంతం అని... అమరావతి పై కమ్మరావతి అని జగన్ రెడ్డి అండ్ కో విద్వేష వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. వాస్తవానికి అమరావతి ప్రాంతంలో దళితులు, బీసీలు ఎక్కువగా ఉన్నారని గుర్తు చేశారు. 'రైతుల ప్రాణత్యాగాలు ఓవైపు... పోరాటాలు మరోవైపు.. న్యాయస్థానాల జోక్యంతో రాజధాని అమరావతి చెక్కు చెదరకుండా అలా నిలబడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పరిపాలనా దక్షతతో ప్రపంచబ్యాంకు, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకులను ఒప్పించి తెచ్చిన నిధులతో అమరావతి పనులు రానున్న కాలంలో పరుగులు పెట్టబోతున్నాయని డాక్టర్ లక్ష్మీ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ చరిత్రను తెలుసుకొని మాట్లాడు పవన్‌కల్యాణ్

### మీడియాతో పిసిసి ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ చరిత్రను తెలుసుకొని మాట్లాడాలి పవన్ కళ్యాణ్ అంటూ పిసిసి ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పలు విషయాలు మాట్లాడారు. జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ మీద చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ రెండు లక్షల పుస్తకాలు నేను చదివాను నేను అపర మేధావిని అని సభలో కూడా చెప్తా ఉంటారు. మరి కనీసం భారతదేశ స్వతంత్ర్యం కోసం పోరాడినటువంటి కాంగ్రెస్ పార్టీ గురించి చదువుకోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకి కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదు, కాంగ్రెస్ పార్టీ వాళ్ళందరూ కూడా పాకిస్తాన్ వెళ్లిపోండి అని ఆయన మాట్లాడటం ఆయన అజ్ఞానానికి నిదర్శనం పేర్కొన్నారు. మహాత్మా గాంధీ భారత దేశ స్వాతంత్రానికి నాయకత్వం వహించి స్వతంత్ర్యం వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ నాయకుడు గాడ్సే బుల్లెట్లకి నేలకొరిగినటువంటి మహానుభావుడు. బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మేము మరొకసారి తెలియజేస్తూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్న వాటిని మానుకోవాలని పవన్ కళ్యాణ్‌కి తెలిపారు. కూటమి ప్రభుత్వానికి దమ్ము ఉంటే పివోకెని భారత దేశంలో కలపాలని, దీనికి దేశ ప్రజలు అందరు హర్షిస్తారని, మాటలు కాకుండా చేతులలో చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ గౌస్, వుద్దండి మల్లికార్జున్‌లు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ అజ్ఞానానికి ఇది నిదర్శనం అన్నారు. ఆయన పూటకో రకంగా వేషాలు మారుస్తూ నేను చేగువేరాని, కమ్యూనిస్టు భాహుజాలాన్ని పునికిపుచ్చుకున్నోడిని అని అంటూనే గాంధీని చంపినటువంటి గాడ్సే భావజాలాన్ని పూర్తిగా మనసులో నింపుకున్నటువంటి వ్యక్తిగా కనిపిస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులకు భంగం కలిగించవద్దు: ఎమ్మార్వో రజిని




కురిచేడు, మేజర్‌న్యూస్: సమాజంలో అన్ని కులాలు ఒకటేనని పౌరులందరికీ సమాన హక్కులు ఉన్నాయని వారి పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని కురిచేడు మండల ఎమ్మార్వో రజిని కుమారి బుధవారం మండలంలోని ప్రతిజ్ఞ పురం కాలనీలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ సందర్భంగా ఆమె అన్నారు. జాతి అహంకారాన్ని, కుల వివక్షణను, అంటరానితనాన్ని చూపకుండా ప్రజలంతా ఒక్కటేననే భావంతో ఉండాలని అలా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెంది దేశం అభివృద్ధి చెందుతుందని దానికోసం పౌరులు హక్కుల దినోత్సవం ఏర్పాటుచేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావటం ప్రజా ప్రతినిధుల, అధికారుల కర్తవ్యం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సతీష్ మాట్లాడుతూ బడీ ఈడు వచ్చిన పిల్లలందరినీ చదివించాలని తక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల్ని పనిలో పెట్టుకోవడం గానీ పనికి పంపించటం గాని నేరమని బాల్య వివాహాలు చేయవద్దని సమాజంలో ఎవరైనా అంటరానితనాన్ని చూపించినట్లైతే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ చలంచర్ల కావేరి, ఆర్ఐ నాగరాజు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రామకృష్ణ, మండల విద్యుత్ శాఖ అధికారి రామకృష్ణ, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజకీయ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో వాటర్ బబుల్స్ అందజేత



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని పడమర లక్ష్మీపురం గ్రామంలో ఉపాధిహామీ పని చేసే వారికి గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్ మండల ఫిల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షుడు వల్లపునేని కేశవ తన సొంత నిధులతో పది వాటర్ బబుల్స్ ను అందించారు పనికి వెళ్ళే సమయంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని పని ప్రదేశంలో మంచి నీటి ఏర్పాటు చేసుకునేందుకు అందించినట్లు కేశవ తెలిపారు . ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు కేశవను అభినందించారు.

# బాల్యవివాహాల నివారణకు విస్తృత ప్రచారం

బాపట్ల, మేజర్‌న్యూస్: అక్షయ తృతీయ పర్వదిన సందర్భంగా దేవాలయాలు,మసీదులు, చర్చిలలో మత గురువులను చైతన్యపరచి ,ఆ ప్రాంగణంలో బాల్యవివాహాలు జరుగకుండా తగు చర్యలు చేపట్టాలని సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) స్వచ్ఛంద సేవా సంస్థ, ఐసిడిఎస్ సిబ్బంది తో కలసి బాపట్ల పట్టణంలోని వివిధ మత ప్రాంగణాలను సందర్శించి, సంబంధిత మత గురువులకు ఈ కార్యక్రమం పట్ల అవగాహన కల్పించడం జరిగినది. వివాహ వయసు నిండకుండా బాల,బాలికలకు ఎవరైనా వివాహం చేస్తే,అలాంటి వివాహం చెల్లదని,ఆ వివాహం చేసిన వారిపై, వారి తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహరహిత దేశంగా భారతదేశాన్ని చూడాలని, దాని కొరకు ప్రతి ఒక్కరం కృషిచేసి ముందుగా




మన జిల్లాను బాల్యవివాహ రహిత బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దాలని సిఫార్డ్ సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్ తెలియజేశారు. బాపట్ల పట్టణంలోని భావన్నారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన పూజారికి బాల్య వివాహాలు ఈ ప్రాంతంలో జరగకుండా చూడాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దేవాలయాల్లో బాల్య వివాహాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలియజేయడం జరిగింది. సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల జిల్లాలో బాల కార్మిక, బాల్య వివాహ నిర్మూలన కొరకు కృషి చేస్తుందని,సంస్థ ప్రధాన లక్ష్యం జిల్లాలో ఎక్కడా కూడా బాల కార్మికులు ఉండకుండా, బాల్యవివాహాలు జరగకుండా వాటిని నిరోధించడానికి కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్,న్యూ ఢిల్లీ వారి సహకారంతో కృషి చేస్తుందని సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్ తెలియజేశారు. బాపట్ల పట్టణం విద్యానగర్ ఫస్ట్ లైన్ నందు సిఫార్డ్ సంస్థ కార్యాలయం ఏర్పాటు చేసి బాలల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ పి మౌనిక,కేస్ వర్కర్ జి సుకన్య, అంగన్వాడి సిబ్బంది,సిఫార్డ్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ పి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో గిరిజన ప్రజలు, ప్రజాసంఘాల నేత లు ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలంటూ నినాదాలు చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న సైనిక దాడులను వెంటనే నిలిపివేయాలంటూ పట్టణంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాస ంఘాల నాయకులు మాట్లాడుతూ మావోయి స్టులను హతమార్చాలని నెపంతో సైనిక దళాలు పేల్చుతున్న తుపాకీలు గుళ్ళు, బాంబుల దాటికి అమాయక గిరిజనలు బలై పోతున్నరన్నారు. ఆపరేషన్ కగార్ దాటికి మావోయిస్టులు ఏమో గాని అటవీ సంపదను తరతరాల నుంచి కాపా డుతున్న ఆదివాసులు ప్రాణాలు కోల్పోతు న్నా రని చెప్పారు. ఆసలు మావోయిస్ట్ పార్టీలతో కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాలు చర్చలు జరపాలపి దేశంలో శాంతియుత వాతావరణం నెలకొ ల్పా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మో హన్ కుమార్ ధర్మ, మాచర్ల మోహన్ రావు, శీలం రవికిమార్, చుండూరి వాసు, బాబురావు, గో శాల అశోక్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు హనుమంతునిపాడు మండల కేంద్రంలోని ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకొనుటకు ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సి అవసరం ఉందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టానికి ఇచ్చేటువంటి నిధులు సగానికి సగం కోత విధించారని ఆరోపించారు కరోనా సమయంలో లక్ష ఇరవై వేల కోట్లు నిధులు కేటాయించిన ప్రభుత్వం నేడు 68 వేల కోట్లకు కుదించిందని ఆవేదన వ్యక్తపరిచారు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పూర్తిగా కనుమరుగే పరిస్థితి దాపురించిందని ప్రకృతి సహకరించడం లేదని రైతుల సైతం వ్యవసాయ కూలీలుగా మారుతున్నారని ఇలాంటి స్థితిలో ఉపాధి హామీ చట్ట మాత్రమే రైతులను కూలీలను ఆదుకుంటుందని విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నూతన కమిటీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా కేతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా జే.ప్రసాదు, ప్రధాన కార్యదర్శిగా జి.వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా జి.చిన్న ట్రెజరర్‌గా కే.రవి, కోశాధికారిగా జి.గురుకృష్ణ కమిటీ సభ్యులుగా పి.లక్ష్మీదేవి రాజేష్ హరినాథ్ రెడ్డి లను మండల నూతన కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతన కమిటీకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే మార్క్‌ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు

దర్శి, మేజర్‌న్యూస్: దళారీ వ్యవస్థను నిర్మూలించి, రైతులు కు గిట్టుబాటు ధర కల్పించేందుకే మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు దర్శి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. దర్శిలో కందులు కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ప్రారంభించారు. దర్శి వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో రైతుల కోసం సహకార సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతులు పండించిన కందులను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరగా 7550 క్వింటాకు నిర్ణయించి కందులు కొనుగోలు కేంద్రాన్ని





ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు సెట్ పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, అగ్రికల్చరల్ ఏడీఏ బాలాజీ నాయక్, నాగభూషణం, జిలాని, సిబ్బంది, నాయకులు యాదగిరి వాసు, సంఘ తిరుపతిరావు, శోభారాణి, నాన్న బాల అంకయ్య, త్రినాధ, రామగిరి, కామిరెడ్డి వెలుగొండరెడ్డి, మానుకొండ మల్లికార్జునరావు, గుర్రం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చ లేకుండానే ముగిసిన సాధారణ సమావేశం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సాధారణ సమావేశం యధావిధిగానే ఎలాంటి చర్చ లేకుండా ముగిసింది. అయితే ఇటీవల జరిగిన పహల్గాం.సంఘటనలో అశువులు బాసిన వారికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఉదయం 11.25 గంటలకు ప్రారంభమైన సమావేశంలో మొత్తం 26 అంశాలను రెవిన్యూ ఇన్స్పెక్టర్ అర్జునరావు చదివి వినిపించగా అన్ని అంశాలు ఆమోదించినట్లు చైర్పర్సన్ వెల్లడించారు. గత రెండు సమావేశాల్లో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ తొలగింపు అంశం అంచనాల కంటే అధిక ధరకు ప్రస్తావించడం, దాన్ని కమిషనర్ తిరస్కరించడం జరిగింది. మూడోపర్యాయం మాత్రం అంచనాల కంటే తక్కువ ధరకు ప్రస్తావించడంతో సభ్యులు ఆమోదించారు. ఇరు పార్టీలకు చెందిన కొందరు కౌన్సిలర్లు గైర్హాజరు కావటం విశేషం.

## శోభాయాత్రగా గుడి నిర్మాణ పదార్థాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ సువర్చలాసమేత ప్రపత్తాంజనేయ స్వామి వారి దేవాలయ పునః నిర్మాణానికి ముడి పదార్థాలను తమిళనాడు నుండి బాపట్లకు చేరుకున్న సందర్భంగా దేవాలయ కమిటీ వారు బాపట్ల పుర ప్రజలు వేలాదిగా పాల్గొని హైవే దగ్గర ముడి పదార్థాలు తీసుకు వచ్చిన లారీకి స్వాగతం పలికి అక్కడ నుండి శోభాయాత్రగా పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వరకు తరలించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల విశ్వహిందూ పరిషత్ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: శాఖా గ్రంధాలయం బెస్తవారిపేట నందు బుధవారం మూడవరోజు వేసవి శిక్షణ తరుగుదలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులు 23 మంది పాల్గొన్నారు విద్యార్థి విద్యార్థులకు డ్రాయింగ్ నేర్పించడం పాటలు పాడించడం పుస్తక రీడింగ్ చేపించడం కథలు చెప్పడం మరియు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించడం జరిగినది ఈ కార్యక్రమం నాకు ఉపాధ్యాయులు పీవీ గురుస్వామి మరియు సుజాత పాల్గొని వాదించడం జరిగినది. ఈ కార్యక్రమం గ్రంథపాలకుడు పి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పుస్తక పఠనం విజ్ఞాన గని



దర్శి, మేజర్‌న్యూస్: పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులలో దాగి ఉన్న సృజనతామకతను వెలికి తీయవచ్చునని గ్రంధ పాలకరాలు విజయ కుమారి అన్నారు. దర్శి గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నా ఉచిత వేసవి విజ్ఞాన తరగతులలో మూడవరోజులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కథలు చెప్పటం, చెప్పించడం జరిగిందని దర్శి శాఖ గ్రంథాలయ పాలకురాలు విజయకుమారి తెలిపారు. రిసోర్స్ పర్సన్ చెంచులింగం విద్యార్థులకు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగినది. తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్‌ఫోన్‌లకు అలవాటు పడకుండా ఉంచి పుస్తకాలను చదివించాలని కోరారు.


సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కదిరి




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వియ్యంకులు చందన రామేశ్వర రావు హైదరాబాద్ లోని గచ్చిబౌలి లో రక్షిత డ్రగ్స్ మరియు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేశారు. బుధవారం ఫార్మా కంపెనీ నూతన కార్యాలయాన్ని కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు దంపతులు, కెబిఆర్ వ్యవసాయ కళాశాల చైర్మన్ ,సెక్రటరీ లు కె వి ప్రకాశ్ రావు,కదిరి పార్థసారథి,ప్రముఖ పారిశ్రామిక వేత్త టి గిరిధర్ రెడ్డి,వరికుంటపాడు మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, సుంకర అంజనాద్రి,తాతారావు ,డాక్టర్ కదిరి వరుణ్, అవినాష్ శిల్ప దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎస్‌టిఆర్




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి కనక పట్టణం నందు భూసిరెడ్డి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు సానికొమ్ము తిరుపతిరెడ్డి సతీమణి రజనీ దంపతులు పాల్గొని వధూవ రులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంక టసుబ్బయ్య, దేవి రెడ్డి రాజా రామిరెడ్డి, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం నందు పలు వివాహా వేడుకలకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంభం వెంకట రమణ, బట్టగిరి మురళీధర్ రెడ్డి, ఈర్ణపాటి సుబ్బారావు, సుబ్బిశెట్టి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## 20న సమ్మెను జయప్రదం చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కార్మిక రద్దు, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంపు, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బుధవారము వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ గంధం కృపావరంకి సమ్మె నోటీసు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియునాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాల పూర్తయిన నేటి కూడా అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదు. మన పోరాటాల ఫలితంగా 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు అమలు కాలేదు. గుజరాత్ హైకోర్టు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు చేయలేదన్నారు. ప్రతి నెల 5వ తేదీలోపు వే తనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని, సెలవులు మంజూరు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, స్కూల్ ఆయాలకు వేసవి సెలవుల్లో పనిచేసినందుకు సగం వేతనం కాకుండా పూర్తి వేతనం ఇవ్వాలని ,కార్మికుల మీద పని భారం తగ్గించి వర్కర్ల సంఖ్యను పెంచాలని తదితర డిమాండ్స్ పై కోరుతూ మే 20 సమ్మెకు మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు కూడా సమ్మె నోటీసు మండల విద్యా వనరుల కేంద్రం పౌర సహాయ సమాచార అధికారి బీరం గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చారు. ఈ సమ్మె కి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హాయ్ సిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం సిబ్బంది సామ్యేలు, అంగన్వాడీ టీచర్స్ నాగేంద్రం, శారదా దేవి, మాధవి, ప్రమీల, అరుణ, రెడ్డమ్మ తిరుపతమ్మ ,చెంచు కుమారి, ఉష్రశ్రీ, నారాయణమ్మ, ఎం పార్వతి, సామ్రాజ్యము, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలుతదితరులు పాల్గొన్నారు.

## మండపంపై పిడుగు పడి చెలరేగిన మంటలు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని రావిపాడులో బుధవారం శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయంలోని మండపంపై పిడుగు పడింది. అకస్మా త్తుగా మండపంపై మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సత్వర చర్యలు చేపట్టారు. అలాగే కంభం మండలం హజరత్ గూడెంలో వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన రెండు గేదెలు పిడుగుపాటుకు మృతి చెందాయి.

## కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ముప్పల్లపాడు పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రము నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మండలంలోని ప్రతి రైతు కందులను ఈ కేంద్రంలో అమ్ముకున్న వాళ్ళని ప్రభుత్వం వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు కందుల వెంకటసుబ్బారెడ్డి కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, తాతపూడి బుజ్జి,దొడ్డిచింతల సర్పంచ్ సాని కొమ్ముబ్రహ్మారెడ్డి, మండల యూనిట్ ఇన్చార్జి దేవి రెడ్డి రాజా రామిరెడ్డి, కోటపాటి శేషయ్య, దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ జిలాని, సూరపరెడ్డి రామలింగారెడ్డి, ప్రభుదాసు అచ్చయ్య, ఆచారి దేవి రెడ్డి, తిరుపతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గాయం రమణారెడ్డి, స్థానికమ్ము సుబ్బారెడ్డి, కొర్రు బాబు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కులగణనపై కేంద్ర నిర్ణయం శుభ పరిణామం: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కులగణనపై కేంద్ర క్యాబి నెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం శుభ పరిణామమని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాద ములు తెలిపారు. అలాగే బీసీ సంఘాలు కులసంఘాలు సుదీర్ఘంగా పోరాటం చేసిన నాయకులందరికీ అభినంద నలు తెలిపారు. దశాబ్దాల కాలంగా పోరాటాల ఫలితం గా బీసీలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అలాగే చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించే విధంగా ఎలాంటి లోపాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని శ్రీనివాసులు తెలిపారు.



## శ్రీనివాసునికి చందనాలంకారం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో అక్షయ తృతీయ పార్వదినాన్ని పురస్కరించుకొని శ్రీనివాసునికి విశేష చందన అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ముందుగా స్వామి వారికి మంగళ హారతి, విశేష పూజలు, అభిషేకాలు, అలంకరణ సేవా కార్యక్రమాలు జరిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు, ఆలయకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవ్ జ్యూవెలర్స్ ప్రారంభోత్సవంలో అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైభవ్ జ్యూవెలర్స్ ప్రారంభోత్సవంలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులు ప్రారంభం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని రెండవ వార్డు లో మన ఎమ్మెల్యే -మన వార్డు పర్యటనలో భాగంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ వాడుకలో లేని పురపాలక సంఘం చెరువును పరిశీలించి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెంటనే బాగు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల అనుసరించి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం, చెరువును బాగు చేయు పనులను ప్రారంభించారు. మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో చెరువు స్థలమును బాగు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. మున్సిపల్ అసిస్టెంట్ జి ప్రసాద్ ఈ పనులను దగ్గర నుండి పర్యవేక్షించారు.

# కిశోర బాలిక వికాసంపై శిక్షణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రం నందు కిశోర బాలిక వికాసంపై అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మహిళా పోలీసులు, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేసవిసెలవుల్లో బడిబయట, బడిలో ఉన్న బాలికలను గుర్తించి సమన్వయంగా సంబంధిత శాఖల సిబ్బంది బాలికల సంరక్షణ, అభివృద్ధికి సంభందించిన అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. బాలికలు చదువుకునేలా ప్రోత్సహించడం విద్యాభ్యాసం ఉపయోగాలు వివరించాలని అదేవిధంగా బాలికల్లో పోషకాహార లోపాలు నివారించి ఆరోగ్య జాగ్రత్తలు వివరించడం వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించాలని సూచించారు. గ్రామాల్లో అన్నిశాఖల సిబ్బంది అవగాహన కల్పించి బాలికాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు, డాక్టర్ మురళి, ఐసిడిఎస్ యాక్టివ్ సూపరవైజర్ సరళ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మహిళా పోలీసులు, పొదుపు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనం విజ్ఞాన ఘని

దర్శి, మేజర్‌న్యూస్: పుస్తక పఠనం తో విజ్ఞానం పెరుగుతుందని, విద్యార్థుల లో దాగి ఉన్న సృజనతామకతను వెలికి తీయవచ్చునని గ్రంథ పాలకరాలు విజయ కుమారి అన్నారు. దర్శి గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నా ఉచిత వేసవి విజ్ఞాన తరగతులలో మూడవరోజులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకుకథలు చెప్పటం,చెప్పించడం జరిగిందని దర్శి శాఖ గ్రంధాలయ పాలకురాలు విజయకుమారి తెలిపారు. రిసోర్స్ పర్సన్ చెంచులింగం విద్యార్థులకు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగినది. తల్లిదండ్రులు తమ పిల్లలు ను సెల్ ఫోన్ లకు అలవాటు పడకుండా ఉంచి పుస్తకాలు ను చదివించాలని కోరారు.

## భూసార పరీక్షలుతో అధిక దిగుబడులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు పంటలు సాగు చేసే భూములలో పోషక విలువలను పెంచుకొనుటకు భూసార పరీక్షలు చేయించుకుని పంట దిగుబడులు పెంచుకోవాలని వ్యవసాయ అధికారి ఎం.డి. ఫరూక్ రైతులకు సూచించారు. మండలంలోని పులిపాడు,పెద్ద ఉల్లగల్లు గ్రామాల్లో బుధవారం ఆర్ఎస్ కె ఆధ్వర్యంలో భూసార పరీక్షల కోసం రైతుల పొలాల్లో మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని 17 రైతు సేవా కేంద్రాల ద్వారా 935 మట్టి నమూనాలను సేకరించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మట్టి నమూనాల ఆధారంగా భూసార పరీక్షలు చేయించి వాటికి అనుగుణంగా పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై సూక్ష్మ పోషకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా, వ్యక్తి మృతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వేగంగా కారు నడుపుకుంటూ అదుపుతప్పి కారు బోల్తాపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలకు మండలంలోని అరివేముల గ్రామానికి చెందిన బానాలకృష్ణ(సుమారు 40 సంవత్సరాలు)తండ్రి సుబ్బారాయుడు అనువ్యక్తి బుధవారం పామూరు నుండి వస్తుండగా మండలంలోని కోవిలంపాడు కంభంపాడు గ్రామాలమధ్య జాతీయరహదారిపై అదుపుతప్పి సమీపంలోని కాలువలోపడగా కారునడుపుతున్న బానాలకృష్ణకు తలకు బలమైనదెబ్బలు తగిలి అక్కడిక్కడే మృతిచెందగా సంఘటన తెలిసిన వెంటనే స్థానిక యస్ఐ ఆర్.సుమన్,పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతుని వివరాలు తెలుసుకుని కేసునమోదు చేశారు.

## బీసీలను ఊరిస్తున్న వైసిపి మండల కన్వీనర్ పదవి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో గత కొంత కాలం నుంచి వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్ష పదవిపై హాట్ హాట్‌గా మాట్లాడుకుంటున్న విషయం తెలిసిందే. గతంలో ఉన్న కన్వీనర్ ఎన్నికల ముందు వైసిపినీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆ పదవి కాస్త కాళీ అయింది. అప్పటి నుంచి నేటికీ పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించక పోవడం గమనార్హం. అయితే పార్టీ అధిష్టానం తాజాగా మండల కమిటీలను భర్తీ చేయాలని సూచించడంతో ఆశావహులు పదవి కోసం ప్రయత్నాలు ప్రారంభించారు కానీ వారిలో కన్వీనర్ పదవిని మండలంలో ఎవరు సమర్ధవంతంగా నడిపించగలరు అని అధిష్టానం ఆలోచనలో పడింది. నిన్నటి వరకు చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి(సత్తిరెడ్డి)పేరును కొంత మంది మండల నాయకులు ఎమ్మెల్యే దగ్గర ప్రతిపాదించారు. మరి కొంత మంది నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి భార్య ఉడుముల అరుణ పేరును ప్రతిపాదించారు.ఇద్దరూ పేర్లు రావడంతో అధిష్టానానికి తలనొప్పిగా మారింది పార్టీ అధ్యక్ష పదవి. వీరిలో ఎవరికి ఇచ్చిన ఒక వర్గం నుంచి పార్టీకి ఇబ్బంది అని భావించిన పార్టీ అధిష్టానం. బీసీలకు ఇచ్చేందు ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుటి వరకు కన్వీనర్ పదవి మండలంలో ఓసి సామాజిక వర్గం ముఖ్యంగా రెడ్డి వర్గానికే కేటాయిస్తూ వచ్చారు. ఈసారి కూడా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కన్వీనర్ పదవి దక్కుతుందని అందరూ అనుకున్నారు.కానీ అనూహ్యంగా అధిష్టానం చూపు బీసీ సామాజిక వర్గం వైపు ఉన్నదని సమాచారం ప్రచారం జరుగుతుండట ంతో బీసీ సామాజిక వర్గం నాయకులలో ఆశలు చిగురిస్తున్నాయి. అయితే బీసీ నాయకులలో పార్టీ అధ్యక్షుడు పదవికి అలాగే మండలంలో పార్టీనీ సమర్ధవంతంగా నడిపించగల నాయకుడు ఎవరా అని అధి ష్టానం జల్లాడ పడుతున్నట్లు వార్తలు వస్తున్నా యి.మండలంలో బీసీ సామాజిక వర్గంలో ఉన్న బలమైన నాయకుడు కంచర్ల వీరయ్య చనిపోవడం ఆ వర్గంలో అంతటి నాయకుడు లేకపోవడంతో అధిష్టానం ఎవరికి ఇవ్వాలి అనే దానిపై దృష్టి సారించారు. అధిష్టానం ఆలోచనకు కొంత మంది బీసీ నాయకులు ఉన్నట్లు సమాచారం వారిలో ఆర్ ఉమ్మడివరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి దోమాకాల వెంకటేశ్వర్లు, మరియు సిద్దెనపాలెం గ్రామానికి చెందిన గడ్డం సుబ్బయ్య పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో ఉన్న సచివాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు రెడ్డి పదోన్నతి పొంది పర్చూరు నియోజవర్గం ఇంకొల్లు మండలంకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం సన్మానం కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ ఉప్పుటూరి వెంకట సింధూరి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సన్మాన సభ కార్యక్రమంకు ఆ గ్రామ సచివాలయంలో నిర్వహించారు. ఈ గ్రామం పంచాయతీ కార్యదర్శిగా వచ్చి గత ఆరు నెలల కాలంలోనే పంచాయతీ గ్రామంలో అభివృద్ధికి సహకరించినందుకు పంచాయతీ కార్యదర్శి

ఉప్పుటూరి వెంకట సింధూరి ప్రత్యేకంగా పంచాయతీ కార్యదర్శికి అభినందించారు. ప్రతి అధికారికి బదిలీలు అనేది సహజమేనని ఆ గ్రామ టిడిపి నాయకుడు ప్రవీణ్ పేర్కొన్నాడు. గ్రామస్తులు సహకారం సచివాలయ సిబ్బంది పంచాయతీ సర్పంచుల సహకారంతో గత ఆరు నెలల్లో నుంచి ఎటువంటి రిమార్కు లేకుండా గ్రామ అభివృద్ధికి సహకరించడం జరిగిందని మరోసారి సన్మాన గ్రహీత పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి పున: నిర్మాణ కార్యక్రమానికి తరలిరావాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో ఈనెల రెండో తేదీన జరిగే అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి టిడిపి అభిమానులు నేతలు, మహిళా నేతలు, ప్రజలు విరివిగా హాజరు కావాలని సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు కోరారు. జన సమీకరణ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ సూచనలు మేరకు ఈ జన సమీకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు హరిబాబు పేర్కొన్నారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని హరిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మంగమూరు, సంతనూతల పాడు గ్రామాల టిడిపి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాస రావు, బొడ్డు శంకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దుశ్చర్యలకు నిరసనగా శాంతి ర్యాలీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: జమ్మూ కశ్మీర్ లోని పహాల్గాంలో పర్యాటకులపై ఇటివల ఉగ్రవాదుల జరిపిన దుశ్చర్యలను ఖండిస్తూ బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎల్‌పి యాదవ్ ఆధ్వర్యంలో హిందూ ,ముస్లిం, క్రిష్టియన్ సోదరులతో బుదవారం పట్టణంలో శాంతి ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత్ ను విచ్చిన్నం చేసేందుకే పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకులపై కాల్పులు జరిపి హత్య చేయడం అమానుషమని అన్నారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్ర ముకలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పాక్ అనేక సందర్భాల్లో భారత్ పై కాలు దువ్వడం, తిరిగి తోక ముడుచుకొని కూర్చోవడం అలవాటేనని విమర్శించారు.ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న దేశాల్లో పాక్ ఒకటని, ఇటువంటి పాకిస్తాన్ ను అంతర్జాతీయ సమాజం బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పహల్గమ్ ఘటనలో మృతి చెందిన 26 మంది అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి పీవీ కృష్ణారావు,ప్రముఖ సామాజిక ఉద్యమకారులు ఎస్కే నజీర్ అహ్మద్, క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు జోబు దానం, రాజ్ కుమార్ ,కార్మిక నాయకులు షాబుద్దిన్, బిసి సంక్షేమ సంఘం నాయకులు ఇ.రంగస్వామి గౌడ్, ఆర్ టి సి యూనియన్ నాయకులు చేతుల శ్రీనివాసులు, నాయక్, మెట్ల చెంచయ్య యాదవ్, బుర్రి వెంకటేశ్వర్లు, అల్లం శ్రీనివాస్,టి పి వెంకటేశ్వర్లు, రంగనాయకులు,లక్ష్మి నారాయణ , బత్తుల పెద్ద అల్లూరయ్యతో పాటు పలువురు పాస్టర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు పాటుపడాలి

**- చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్**




కనిగిరి, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మత పెద్దలను మరియు ప్రజలను ఐక్యపరిచే లక్ష్యంతో చేస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సహకారంతో యాక్సెస్ టు జస్టిస్, సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలో దేవాలయం, మసీద్, చర్చి మత పెద్దలకు బాల్య వివాహల నిషేధ చట్టం పై అవగాహన కలిగించారు.ఈ చట్టం ప్రకారం బాల్య వివాహాలు జరిపిన, ప్రోత్సహించిన,హాజరైన చట్టప్రకారం నేరం అని అవగాహన కలిగించారు.అక్షయ తృతీయ, వివాహ సీజన్ దష్ట్యా బాల్య వివాహాలు నివారించడానికి కలసికట్టుగా పనిచేద్దామని చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు. అనంతరం మత పెద్దలు బాల్యవాహాలు చేయమని, ప్రోత్సహించమని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గధం శ్యాముల్ గెర్షోమ్,మంద్రు రమేష్ బాబు,సలోమి,సంఘం పెద్దలు కుంచెం జక్రయ్య,దాసరి విజయ కుమార్,పాస్టర్ కునిగపోగు జోసఫ్ సిద్దార్ధ,గూడూరి అబ్రహం లింకన్,ముస్లిం పెద్దలు షేక్ అహమ్మద్ అలీ, షేక్ మెహబూబ్ అలీ, షేక్ మెహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మానవత సేవలు అభినందనీయం

**- డిప్యూటీ తహసీల్దార్**



దర్శి, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని డిప్యూటీ తహసీల్దార్ వెంకటేష్ అన్నారు.నూతన శాంతి రథం ప్రారంభ కార్యక్రమలో డి. టి పాల్గొన్నారు. స్వర్గీయ దేవతి వెంకట సుబ్బయ్య ఆయన సతీమణి హనుమాయమ్మ కుమారులు దేవతి వరప్రసాదరావు, భాస్కరరావు, మహానంద, రామారావు ఆర్థిక సహాయంతో కొనుగోలు చేయబడిన శాంతి రథాన్ని దర్శి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో డి. టి. వెంకటేష్ ప్రారంభించారు.జండా ఊపి రథాన్ని దేవతి బ్రదర్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మణి శేఖర్, జైలు సూపర్ డెంట్ రమణ పాల్గొని ప్రసగించారు. మానవత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం

## సిపిఐ జిల్లాకార్యదర్శి యం.యల్.నారాయణ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పోరాటం చేస్తున్నట్లు పేదప్రజలకు అండగా నిలుస్తున్నట్లు సిపిఐ జిల్లాకార్యదర్శి యం.యల్.నారాయణ అన్నారు. బుధవారం స్థానిక బెల్లంకొండ కళాశాల ఆవరణలో సిపిఐ మండల ఆరవ మహాసభ మండల సిపిఐ కార్యదర్శి యస్.కె.వై.పెదమస్తాన్ అధ్యక్షతన జరిగినది. ఈసందర్భంగా ముందుగా సీపీఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లాకార్యదర్శి యం.యల్.నారాయణ, పలువురు నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నది సిపిఐపార్టీ అని అదేవిధంగా శతసంవత్సరాలు పూర్తిచేసుకునే ఘనచరిత్ర సిపిఐకు ఉన్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ శతజయంతి ఉత్సవాలను ఒంగోలులో రాష్ట్రమహాసభలు జరుగుతాయని అదేవిధంగా మేనెల 28వతేది కనిగిరి నియోజకవర్గ మహాసభ జరుగుతున్నట్లు మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యం.యల్.నారాయణ, సయ్యద్ యాసిన్, సయ్యద్ మౌలాలి, యస్.కె.వై పెదమస్తాన్, రమేష్, నరసింహులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ పాదాలకు ఈ లక్షణాలు ఉన్నాయా...ఇది డయాబెటిస్ యొక్క ఈదశ..జాగ్రత్త ...!



ప్రపంచంలో అత్యధికంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు భారతదేశంలో ఉన్నారు. మధు మేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ దీర్ఘకాలిక వ్యాధి వల్ల మరణాల రేటు కూడా పెరుగుతోంది. 30 ఏళ్లు పైబడిన వారు కూడా ఈ రోజు మధుమేహం వచ్చే అవకాశం ఉంది. డయాబెటిస్ టైప్ 2 అనేది అస్థిర రక్తంలో చక్కెర స్థాయిల లక్షణం. శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు లేదా ఇన్సులిన్ నిరోధకత స్థాయి తరచుగా అధిక ఆరోగ్య పరిస్థితులతో ఉంటుంది. ప్రతి డయాబెటిస్‌కు, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం భారీ సవాలుగా ఉంటుంది. తనిఖీ చేయకుండా వదిలేస్తే, ఇది నాడీ దెబ్బతినడంతో సహా శరీరంలోని ఇతర భాగాలకు నష్టం కలిగిస్తుంది. ప్రాణాంతకం కావచ్చు. రక్తంలో అధిక చక్కెర నాడీ వ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తుంది డయాబెటిక్ న్యూరోపతి తరచుగా మీ కాళ్ళు మరియు కాళ్ళలోని నరాలను దెబ్బతీస్తుంది. పరిస్థితి యొక్క తీవ్రతను బట్టి లక్షణాలు వ్యక్తికి వ్యక్తికి మారవచ్చు. కొందరు తేలికపాటి లక్షణాలను అనుభవించవచ్చు, మరికొందరికి ఈ పరిస్థితి గొప్ప అసౌకర్యాన్ని కలిగిస్తుంది. మూత్ర మార్గము, రక్తనాళాలు మరియు గుండె వంటి జీర్ణ సమస్యలు ప్రజల కాళ్ళలో తిమ్మిరిని కలిగిస్తాయి. ఈ పరిస్థితి యొక్క లక్షణాలు నెమ్మదిగా కనిపించడం ప్రారంభిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం ద్వారా తీవ్రమైన నష్టం జరగకుండా కూడా దీనిని నియంత్రించవచ్చు. కాళ్ళలో డయాబెటిస్ యొక్క నాడీ పరిస్థితులు వివిధ రకాలైన నాడీ వ్యాధులు ఉన్నాయి. కానీ అన్నింటికన్నా సాధారణం పరిధీయ న్యూరాలజీ. డిస్టాల్ సిమెట్రిక్ పెరిఫెరల్ న్యూరోపతి అని కూడా అంటారు. ఈ పరిస్థితి మొదట కాళ్ళు మరియు కాళ్ళ నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది, తరువాత చేతులు. సాధారణ లక్షణాలు తిమ్మిరి లేదా ఉష్ణోగ్రత మార్పులను గ్రహించే సామర్థ్యం తగ్గింది బర్నింగ్ సంచలనం ప్రో నొప్పులు అద్భుతమైన సున్నితత్వం అల్సర్ అంటువ్యాధులు ఎముక మరియు కీళ్ల నొప్పులు వంటి పాదాల సమస్యలు మూడు స్థాయిలు నరాలకు నష్టం మొదట కాళ్ళలో మొదలై శరీరంలోని ఇతర భాగాలను ప్రభావితం చేయడం ప్రారంభిస్తుంది. నాడీ సంబంధిత వ్యాధికి మూడు దశలు ఉన్నాయని అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ న్యూరోమస్కులర్ అండ్ ఎలక్ట్రో డయాగ్నోస్టిక్ మెడిసిన్ నివేదించింది. మొదటి స్థాయి మొదటి వ్యక్తి విరామాలలో కాళ్ళలో నొప్పి మరియు జలదరింపును అనుభవించవచ్చు. లక్షణాలు సూక్ష్మమైనవి, కాబట్టి చాలా మంది ప్రారంభ దశలో వాటిని గుర్తించడంలో విఫలమవుతారు. వారు కాళ్ళలో అసౌకర్యాన్ని అనుభవించవచ్చు. కానీ దానిపై దృష్టి పెట్టకపోవచ్చు. రెండవ స్థాయి కొంతకాలం తర్వాత నొప్పి మరింత తీవ్రంగా మరియు క్రమంగా మారుతుంది. మీరు ఒక దశ నుండి రెండవ దశకు మారినప్పుడు చెప్పడం కష్టం. కానీ మీరు ఇప్పటికీ లక్షణాలను గమనించవచ్చు. నడుస్తున్నప్పుడు లేదా ఇతర కార్యకలాపాలు చేసేటప్పుడు మీ కాళ్ళు గాయపడటం కొనసాగుతుంది. మూడవ స్థాయి మూడవ దశ చాలా తీవ్రమైనది, ఇక్కడ మీరు నొప్పి యొక్క అన్ని భావాన్ని కోల్పోతారు. నొప్పి తగ్గుతుంది, అంటే నరాలు చనిపోతున్నాయి. ఇది తీవ్రమైన కణజాల గాయం ప్రమాదాన్ని పెంచుతుంది ఎందుకంటే రోగి గాయపడినప్పటికీ వారికి నొప్పి ఉండదు. డయాబెటిక్ న్యూరోపతికి ఎలా చికిత్స చేయాలి? డయాబెటిక్ న్యూరోపతి నిరంతర అధిక రక్తంలో చక్కెర స్థాయిల వల్ల వస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారం తినడం మరియు వ్యాయామం చేయడం ప్రాథమిక చికిత్స. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో ఈ రెండు అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా, మీ రక్తంలో చక్కెర స్థాయిని క్రమం తప్పకుండా పర్యవేక్షించండి మరియు మీ పాదాలను జాగ్రత్తగా చూసుకోండి. పరిస్థితిని నిర్వహించడానికి మీ వైద్యుడు సూచించినట్లు కొన్ని మందులు తీసుకోండి.

## ఆర్టీఈ కింద ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత నిర్బంధ ప్రవేశాల షెడ్యూల్ మార్పు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్ల కేటాయింపు మే 2 నుండి మే 19 వరకు దరఖాస్తుల స్వీకరణ విద్యాహక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిద్దలూరు ఎంఈఓ-1 కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఏప్రిల్ 28 నుంచి జరగాల్సిన దరఖాస్తుల స్వీకరణ కొన్ని అనివార్య కారణాల వల్ల మే 2 నుండి మే 19వరకు మార్పు చేసినట్లు సమగ్ర శిక్షా ఎస్పీడీ శ్రీ బి.శ్రీనివాసరావు ఐఏఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డుసచివాలయాలడేటా ప్రకారం మే 20 నుండి మే 24 వరకు విద్యార్థుల ప్రవేశానికి అర్హతలు నిర్ణయిస్తారు. లాటరీ విధానంలో మొదటి విడత ఫలితాలను మే 29న విడుదల చేసి సీట్లు సాధించిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 8న ఖరారు చేస్తారు. రెండో విడత ఫలితాలను జూన్ 11న విడుదల చేసి, సీట్లు సాధించిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 18న ఖరారు చేస్తారు.

**దరఖాస్తు విధానం ఇలా....**

అర్హులైన విద్యార్థులు ప్రాథమిక వివరాలతో https://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో మాత్రమే అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత చిరునామా కోసం దరఖాస్తుదారుల తల్లిదండ్రుల ఆధార్, ఓటరు కార్డు, రేషను కార్డు, భూమి హక్కుల పత్రం, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్తు బిల్లు, అద్దె ఒప్పంద పత్రాల్లో ఏదో ఒక గుర్తింపు కార్డు, పిల్లల వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలి.ఐబీ, సి.బి.ఎస్.ఇ, ఐసిఎస్ఈ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఈ ఏడాది మార్చి 31 నాటికి ఐదేళ్ల వయసు, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు మే 31 నాటికి ఐదేళ్లు నిండిన పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు టోల్‌ఫ్రీ నంబర్ 18004258599 సంప్రదించవచ్చన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ స్కూల్స్ అభ్యున్నతకు పాటుపడాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ స్కూల్స్ అభ్యున్నతకు పాటుపడాలని మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఇవాంజిలిన్ పేర్కొన్నారు. సంతనూతలపాడు సెక్టార్ పరిధిలోని ఒకటవ అంగనవాడి సెంటర్ నందు బుధవారం పిపి 1, పిపి2 అసైన్మెంట్ కార్యక్రమంను సిడిపిఓ పరిశీలించి అనంతరం మాట్లాడారు. ఐదు సంవత్సరాలలోపు గల పిల్లలందరిని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పించాలని సూపర్వైజర్ నాగలక్ష్మి కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలో చేర్పించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మరియమ్మ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.





## ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి గాయాలు


దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని పడమటి వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మ పనుల నిమిత్తం మంగినిపూడి గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ద్విచక్రవాహనంపై కూర్చున్న వెంకటసుబ్బమ్మ అదుపుతప్పి కిందపడింది గమనించిన స్థానికులు 108 కి సంచారం అందించారు సమాచారం అందుకున్న ఈఎంటీ వెలుగొండయ్య పైలట్ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి కుడి కాలు విరిగినట్లు గుర్తించి మెరుగైన చికిత్స కోసం వినుకొండ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించినట్లు 108 సిబ్బంది తెలిపారు. విషయం తెలుసుకున్న డిఎం విజయకుమార్, డిఇ రాజేంద్ర ప్రసాద్ 108 సిబ్బందిని అభినందించారు.

## మోడీ సభను విజయవంతం చేయండి



దొనకొండ, మేజర్‌న్యూస్: మే నెల రెండవ తేదీన అమరావతి పున ప్రారంభానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా దొనకొండ మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పల్గొన్ని జయప్రదం చేయాలని మాజీ మండల పార్టీ అధ్యక్షులు రోడ్డ వెంకటరామయ్య కోరారు. దొనకొండ నుంచి అమరావతి బహిరంగ సభకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారని పార్టీ శ్రేణులు శుక్రవారం ఉదయం పది గంటలకి ఆనంద ఆశ్రమం దగ్గరికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, వెంకట్రామయ్య, యువమోర్చా నాయకులు బత్తుల శ్రీనివాసరావు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కిషోర్‌కుమార్‌కి సన్మానం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక డిప్యూటీ తాసిల్దార్‌గా పని చేసి ప్రమోషన్ మీద తర్లపాడు మండల తాసిల్దారుగా బదిలీపై వెళ్ళినటువంటి కొంగలవీటి కిషోర్ కుమార్‌రెడ్డిని హనుమంతునిపాడు మండలం నారాయపల్లి గ్రామానికి చెందిన పాపా బత్తిని నాగయ్య, జమ్ముల యేసయ్య తాసిల్దార్‌ని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ హనుమంతునిపాడు మండలంలో డిప్యూటీ తాసిల్దారుగా సేవలు చేసి మండల ప్రజల మనలను పొంది తాసిల్దారుగా ప్రమోషన్ రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని మరెన్నో ప్రమోషన్లు రావాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు.

## దాడి కేసులో వ్యక్తికి రిమాండ్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వాసేపల్లిపాడు గ్రామంలో పెద్దికొప్పు అంకబాబుపై అదే గ్రామానికి చెందిన ముద్దాయిలు కత్తితో తలపై కొట్టగా, అతనికి రక్తగాయం అవడంతో ఈ విషయమై పెద్దికొప్పు అంకబాబు భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అవడం జరిగింది. తేదీ. 29.4.2025న రాత్రి 8గంటలకు ఈ కేసులో ముద్దాయిలు జల్లిపల్లి సుబ్రమణ్యం, అతని కుమారులైన జల్లిపల్లి బ్రహ్మయ్య, జల్లిపల్లి వెంకటేశ్వరరావు ఏ బుడ్డోడు అందరిదీ వాసేపల్లిపాడు గ్రామం అను వారిని అరెస్ట్ చేసి బుధవారం కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించగా నెల్లూరు జైలుకు తరలించారు.